ప్రజాశక్తి

గురువారం 9 జనవరి 2025 8 పేజీలు

గుంటూరు పల్నాడు

భర్తీ ఎందుకు పట్టదు?

దీక్షల్లో మాట్లాడుతున్న సుబ్బరావమ్మ

- జిల్లాలో ఖాళీగా 105 పోస్టులు
- అన్ని జిల్లాలోనూ భర్తీ చేసినా గుంటూరులో నిర్లక్ష్యం
- రిలే నిరాహార దీక్షల్లో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ
- కలెక్టర్‌కు ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, నాయకులు వినతి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, సమ్మె ఒప్పందాలను అమలు చేయాలని కోరుతూ గుంటూరు కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు మూడో రోజుకు చేరాయి. బుధవారం దీక్షలను ఎపి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ సందర్శించి మాట్లాడారు. జిల్లాలో 39 వర్కర్స్, 66 హెల్పర్స్ మొత్తం 105 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, భర్తీ చేయాలని ఏడాదిగా ఐసీడీఎస్ అధికారులకు, కలెక్టర్‌కు అనేసార్లు వినతి పత్రాలిచ్చినా సమస్య పరిష్కరించకపోవడం వల్లే ఆందోళనకు దిగాల్సి వచ్చిందని అన్నారు. హెల్పర్ ప్రమోషన్లకు సంబంధించి పరీక్షలు నిర్వహించి ఏడాదైనా ఇంతవరకు పోస్టింగ్ ఇవ్వలేదని చెప్పారు. గుంటూరు జిల్లా మినహా మిగతా రాష్ట్రమంతటా ఖాళీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినా ఇక్కడ మాత్రం చేపట్టకపోవటానికి కారణం ఏంటని ప్రశ్నించారు. ఇద్దరు ముఖ్యమైన మంత్రులు నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్ గుంటూరు జిల్లాలో ఉన్నా అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవట్లేదని విమర్శించారు. పెద్ద ఎత్తున అంగన్‌వాడీ పోస్టులు ఖాళీగా ఉంటే ఈ వ్యవస్థ ఏ విధంగా ముందుకు వెళుతుందని ప్రశ్నించారు. ఖాళీలు భర్తీ చేయకపోవటం వల్ల పనిభారం పెరుగుతుందన్నారు. జిల్లాలో అనేకచోట్ల అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాల్లేక ఇబ్బందులు పడుతున్నారని, కాండిమెంట్స్, ఈవెంట్స్ డబ్బులు రాలేదని

▶ 2లో

కలెక్టర్‌కు సమస్యలు వివరిస్తున్న కెఎస్ లక్ష్మణరావు, నాయకులు

కలెక్టర్ వద్దకు ఎసిసి కార్మికుల సమస్య

పరిహారం ఇప్పించాలని ఎమ్మెల్సీ లక్ష్మణరావుతో కలిసి వినతిపత్రం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

తమ సమస్యను పరిష్కరించాలని కోరుతూ తాడేపల్లిలోని ఎసిసి కార్మికులు ఎమ్మెల్సీ కేసు లక్ష్మణరావు ద్వారా జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మికి బుధవారం విన్నవించారు. గుంటూరులోని కలెక్టర్ కార్యాలయంలో కలిసి తమకు రావాల్సిన నష్టపరిహారంపై వినతిపత్రం ఇచ్చారు. కలెక్టర్ స్పందిస్తూ తన పరిధిలోని అంశాల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. వినతిపత్రం ఇచ్చినవారిలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ, నాయకులు వి.దుర్గారావు, ఎసిసి కార్మిక పోరాట కన్వీనర్ కె.స్టీవెన్, బి.అంకయ్య, కె.ఆదినారాయణ, సూర్యప్రకాష్ ఉన్నారు.

ఫొటోగ్రాఫర్ కోటేశ్వరరావుకు జాతీయస్థాయి అవార్డు

ఫొటో గ్రాఫర్ కోటేశ్వరరావు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

స్థానిక కొరిటపాడుకు చెందిన ఇ.శివకోటేశ్వరరావుకు జాతీయ స్థాయిలో ఉత్తమ ఫొటోగ్రఫీ అవార్డు దక్కింది. ఈనెల 6, 7 తేదీల్లో ఒడిస్సాలో హుస్సేన్ ఖాన్ ఏడవ జాతీయస్థాయి ఫొటోగ్రఫీ ప్రదర్శనలో వివిధ రాష్ట్రాల నుంచి హాజరైన ఫొటోగ్రాఫర్లకు పోటీలు నిర్వహించగా గుంటూరు 'భాను స్టూడియో'కు చెందిన శివకోటేశ్వరరావు అవార్డుకు ఎంపికయ్యారు. ఒడిస్సాలోని బోండాస్ తెగ జీవనశైలిపై ఆయన తీసిన ఫొటోగ్రాఫ్‌కు ప్రత్యేక జూరి అవార్డును ప్రకటించారు. ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. శివకోటేశ్వరరావు గతంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని జర్నలిజం విభాగంలో డిప్లమా ఇన్ ఫొటోగ్రఫీ కోర్సును పూర్తి చేశారు.

అవార్డును తెచ్చిన ఫొటో

రేపటి నుండి నరెడ్కో ప్రాపర్టీషో

హాజరు కానున్న సిఎం చంద్రబాబునాయుడు

8లో

గుంటూరుకు మరో ఆర్‌వోబీ మంజూరు

రెడ్డిపాలెం-గడ్డిపాడు మధ్య రైల్వే ట్రాక్‌పై బ్రిడ్జికి అనుమతి

8 లో

సాయంత్రం 6 గంటల తర్వాత ఇసుక తవ్వకాలు లేవు

3 లో

మతోన్మాద బిజెపిని వ్యతిరేకించండి : సిపిఎం

5 లో

దీక్షల్లో పాల్గొన్న అంగన్వాడీలు, నాయకులు

భర్తీ ఎందుకు పట్టదు?

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. సమ్మె కాలపు హామీలకు సంబంధించి జీవోలు తక్షణమే విడుదల చేయాలని కోరారు. సమ్మె ఒప్పందాలు అమలు చేయకపోవటం వల్ల ఈ సంవత్సర కాలంలో మరణించిన, రిటైర్డ్ అయిన అంగన్‌వాడీలకు పరిహారం అందలేదని తెలిపారు. అంగన్వాడీలకి ఇచ్చిన హామీల అమలుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రజా ప్రతినిధులు తమ విధులు నిర్వహణ కంటే నిరుద్యోగులపై బెదిరింపులుగా ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నారని, తక్షణమే రాజకీయ వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. దీక్షలకు యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎవిఎన్ కుమారి అధ్యక్షత వహించగా కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ, జిల్లా కార్యదర్శి బి.శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా అధ్యక్షుడు డి.లక్ష్మీనారాయణ, కార్యదర్శి బి లక్ష్మణరావు, ఫిరంగిపురం మండల కార్యదర్శి ఎస్.కె.మస్తాన్‌వలి, తాడేపల్లి డివిజన్ కార్యదర్శి వి.దుర్గారావు, ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎస్.కె.బాషా, ఆశవర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి లక్ష్మి, పంచాయతీ వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ జిల్లా కార్యదర్శి సిహెచ్.శ్రీనివాసరావు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దీప్తి మనోజ, వెంకాయమ్మ, హేమలత హాజరై మద్దతుగా మాట్లాడారు.

కలెక్టర్‌కు వినతి...

దీక్షల అనంతరం ఖాళీల భర్తీ, ఇతర అంగన్వాడీల సమస్యలపై జిల్లా కలెక్టర్‌తో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, యూనియన్ నాయకులు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐసిడిఎస్ పిడీతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.

నల్లగార్లపాడులో పందుల అపహరణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలం నల్లగార్లపాడుకు చెందిన పందుల పెంపకందారుడు అచ్చి చిన్నవెంకటేశ్వర్లుకు చెందిన 12 పందులు సోమవారం రాత్రి అపహరణకు గురయ్యాయి. బంధువులు చుట్టు పక్కల గ్రామాల్లో వెతుకులాడుతుండగా అపహరణకు గురైన పందుల్లో ఒకదాని మృతదేహం నరసరావుపేట పట్టణంలోని సత్తెనపల్లి రోడ్డులో స్టేడియం వద్ద కనిపించింది. ఆ సమయంలో పంది వద్ద ఉన్న ఓ వ్యక్తిని పట్టుకొని నరసరావుపేట పోలీసులకు అప్పగించగా సదరు వ్యక్తిని రొంపిచర్ల పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనుమానితులుగా భావించి నలుగుర్ని అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు.

పదో తరగతి విద్యార్థులకు స్టడీమెటీరియల్

ప్రజాశక్తి-తాడేపల్లి

పెనుమాక జెడ్‌పి పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ఎస్‌టియు మండల శాఖ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్‌ను బుధవారం పంపిణీ చేశారు. హెచ్ఎం డాక్టర్ వి.పూర్ణచంద్రశేఖరరావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ పాటించాలని, స్టడీ మెటీరియల్‌ను ఉపయోగించుకుని ఎక్కువ మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా సెక్రటరీ పి.వీరప్పయాచారి, పి.దానయ్య, కె.పూర్ణ, నాగేశ్వరి, దేవి, సిహెచ్.రాధాకృష్ణ పాల్గొన్నారు.

మెటీరియల్‌తో విద్యార్థులు

అనుమతులున్నా.. అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి అడ్డగింపు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుపై పోలీసులు, మున్సిపల్ అధికారుల ఆంక్షలు సరికాదని సీనియర్ న్యాయవాది, విగ్రహ నిర్మాణ కమిటీ గౌరవ సభ్యులు పిల్లి విద్యాసాగర్ అన్నారు. ఈ విషయంపై ఐతానగర్ పొట్టి శ్రీరాములు కమ్యూనిటీ హాల్లో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. తెనాలి పట్టణంలోని రజకచెరువు కూడలిలో విగ్రహం ఏర్పాటుకు సంబంధించి అనుమతులన్నీ ఉన్నా నిర్మాణాన్ని అడ్డుకోవడం, పోలీసులు దౌర్జన్యంగా వ్యవహరించటం దుర్మార్గమైన చర్యన్నారు. చట్టబద్ధంగా అన్ని అనుమతులు 2010లోనే అప్పటి కలెక్టర్, మున్సిపల్ అధికారులకు సమర్పించినట్లు తెలిపారు. అంబేద్కర్ విగ్రహ నిర్మాణంపై అప్పటి కలెక్టర్ ఆర్డీవో, డీఎస్పీ, ఆర్ అండ్ బి, మున్సిపల్, విద్యుత్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారని చెప్పారు. 2010 ఏప్రిల్ 14న విగ్రహ శంకుస్థాపనకు అనుమతినిస్తు అప్పటి కలెక్టర్‌తో హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. కలెక్టర్ జారీచేసిన అనుమతల నకళ్లను సైతం ఆర్డీవో, డీఎస్పీ, ఆర్ అండ్ బి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్, విద్యుత్ శాఖ, పంచాయితీరాజ్, వుడా శాఖలకు అందజేశామన్నారు. విగ్రహ నిర్మాణం వెనుక ఎందరో ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు, అంబేద్కర్ వాదులు, సంఘ సంస్కర్తలు, విద్యావంతులు ఉన్నారన్నారు. అయినా అడ్డుకోవడంపై స్థానిక మంత్రి ఉన్నతాధికారులతో సమీక్షించాలని కోరారు. విగ్రహం ఏర్పాటుకు అవాంతరాలు సృష్టిస్తే ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షులు కోడూరు బాబు, పిల్లి వాసు, కారుమంచి రవికుమార్, గెడ్డటి సుందర్ సునీల్, బేతాళ ప్రభాకర్, అక్కిదాసు కిరణ్ కుమార్, కనపర్తి అబ్రహం లింకన్, యండ్రపాటి అశోక్, తమణం భూషణం, బొనిగల ప్రదీన్, కారుమంచి సునీల్ సందీప్, గోళ్ల నాగరాజు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు కలెక్టర్ ఇచ్చిన అనుమతి పత్రాలు చూపిస్తున్న విద్యాసాగర్

కొత్తదనం కోసం తపించే కవి శ్రీనివాస గౌడ్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : తనదైన అభివ్యక్తికోసం తపించి, సాధించిన యువ కవుల్లో శ్రీనివాస్ గౌడ్ ఒకరని సుప్రసిద్ధ కవి 'పుట్టుమచ్చ' ఖాదర్ మొహియుద్దీన్ అన్నారు. కవిత్వ భాషకు ఎప్పటికప్పుడు తాజాదనాన్ని అద్దుతుంటేనే కవి కొత్త చిగుర్లు తొడుగుతాడన్నారు. నగరంలోని ఐజిఎంసి స్టేడియంలో జరుగుతున్న 35వ పుస్తక మహోత్సవం ఎనిమిదో రోజు బుధవారం రామోజీరావు సాహిత్యవేదికపై ఐదో కార్యక్రమంగా మల్లెతీగ సాహిత్యసేవాసంస్థ నిర్వహణలో పి. శ్రీనివాస్ గౌడ్ రాసిన 'అంబపలుకు' కవితా సంపుటి ఆవిష్కరణ జరిగింది. దీనిని ఖాదర్ మొహియుద్దీన్ ఆవిష్కరించి మాట్లాడుతూ కవిత్వ భాషను, అందులో తనదైన శైలిని, బహుళార్థకతనూ సాధించడానికి ఎంతో ప్రతిభా, కృషి అవసరమన్నారు. పత్రికల భాషకీ, కవిత్వ భాషకీ చాలా తేడా ఉంటుందన్నారు. ఫాసిస్టు విధానాలపై నిరసనను వ్యక్తం చేసే కవిత్వం-అంబపలుకు అన్నారు. అధ్యక్షత వహించిన బండ్ల మాధవరావు మాట్లాడుతూ రచయిత శ్రీనివాస్ గౌడ్ సాహితీరంగంలో వేగంగా ఎదుగుతూ, తనదైన గుర్తింపు సాధిస్తున్నారని చెప్పారు. వివిధ ప్రపంచ భాషల కవిత్వాన్ని తెలుగులోకి తేవడంలో ఆయన కృషి ప్రశంసనీయమైనదన్నారు. కవితా రచన, కథా రచన, సాహితీ విమర్శ, కవితానువాదం తదితర రంగాలలో శ్రీనివాస గౌడ్ కృషి ఎన్నదగినదన్నారు. డాక్టర్ సుంకర గోపాల్ పుస్తకాన్ని సమీక్ష చేస్తూ సమాజంలోని ఎనిమిది కీలకాంశాలపై శ్రీనివాస్ గౌడ్ ప్రభావవంతంగా కవితలను సజించారన్నారు. కవిత మొదటి పదం నుంచి చివరి వరకూ స్థిరమైన ఆలోచనాధారను వెలువరించడంలో కవి విజయవంత మయ్యారని వివరించారు. యాకూబ్, సత్యాజీ, శాంతిశ్రీ, పద్మకళ, కలిమిశ్రీ, పి. శ్రీనివాస్ గౌడ్ సభలో పాల్గొని ప్రసంగించారు.

ప్రజా రచయిత శారద

ప్రజల్లో జీవించి, ప్రజల కష్టాలు ప్రతిఫలించేలా ప్రజల కోసం రచనలు చేసిన గొప్ప రచయిత నటరాజన్ అని అరసం అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ అన్నారు. నగరంలోని ఐజిఎంసి స్టేడియంలో జరుగుతున్న 35వ పుస్తక మహోత్సవం ఎనిమిదో రోజు బుధవారం రామోజీరావు సాహిత్యవేదికపై రెండో కార్యక్రమంగా నిర్వహించిన 'శారద' కలం పేరుతో గుర్తింపు పొందిన కథారచయిత 'సుబ్రహ్మణ్యన్ నటరాజన్' శతజయంతి సభను నిర్వహించారు. ఈసందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తనదైన శైలితో, వ్యక్తీకరణతో సామాజిక స్పృహను కనబరుస్తూ పాఠకుల హృదయాల్లో నిలిచిపోయిన రచయిత నటరాజన్ అని చెప్పారు. ప్రముఖ రచయితగా గుర్తింపు పొందినప్పటికీ దుర్భర దారిద్ర్యాన్ని గడపాల్సి వచ్చిందన్నారు. ఆయన రచనలను ప్రచురించిన పత్రికలు కూడా ఆయనను మోసం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమిళుడైనా, తెలుగు ప్రాంతంలో హోటల్ సర్వర్‌గా జీవితాన్ని ప్రారంభించి, తనకున్న పఠనాసక్తితో అనతికాలంలో గుర్తింపు పొందిన రచయితగా మారారన్నారు. శరత్‌చంద్ర జ్యోతిశ్రీ సభకు అధ్యక్షత వహించారు. గోళ్ల నారాయణరావు, విశాలాంధ్ర మనోహర్ నాయుడు సభలో పాల్గొని ప్రసంగించారు.

పుస్తక మహోత్సవంలో నేడు...

సాయంత్రం 6 గంటలకు : గ్రంథాలయ పునర్వికాసంపై సదస్సు, సభలో మండలి బుద్ధ ప్రసాద్, మనసు ఫౌండేషన్ మన్నం రాయుడు, వల్లూరి శివప్రసాద్, దేవినేని మధుసూదనరావు పాల్గొంటారు.

సాయంత్రం 7:30గంటలకు : విశాలాంధ్ర వారి 'విశ్వం' పుస్తకావిష్కరణ సభ

రతన్ టాటా పిల్లల ప్రతిభావేదిక మీద

సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు : శాస్త్రజ్ఞుల జీవిత చరిత్రలపై విద్యార్థుల ఉపన్యాసాలు

సాయంత్రం 6 నుండి 8:30 గంటల - వరకు : క్విజ్

అవగాహన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న అధికారులు

కిశోర బాలికల సాధికారతపై అవగాహన

ప్రజాశక్తి - మంగళగిరి

కిశోర బాలికల సాధికారత, విద్య, ఆరోగ్యం, ఋతుక్రమ పరిశుభ్రత, పోషకాహారం, మానవ అక్రమ రవాణా, బాలలపై లైంగిక నేరాలు నుండి రక్షణ చట్టం, బాల్య వివాహం నిషేధచట్టం, స్వీయ రక్షణ, యోగాపై అవగాహన కార్యక్రమం స్థానిక గౌతమ్ బుద్ధ రోడ్డులో గల షాదీఖానా హాల్లో బుధవారం జరిగింది. ఐసిడిఎస్ మంగళగిరి ప్రాజెక్ట్ పరిధిలోని మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్, మండలంలోని కిశోరి వికాసంపై మండల స్థాయిలో శిక్షణిచ్చారు. 11-18 ఏళ్లలోపు కిశోర బాలికలకు జీవన నైపుణ్యాలు, ఆరోగ్యం, విద్య, పోషకాహారం, అక్రమ రవాణాపై పలు అంశాలను వివరించారు. కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ కె.శకుంతలదేవి, ఎంపిడిఓ టి.సుగుణ, ఎంఇఒ ఎన్.బాబు, పి.సంధ్యారాణి, పి.నవనీతం, సిహెచ్ సుహాసిని, కె.మరియరాణి, బి.వాసంతి, పి.రత్నకుమారి పాల్గొన్నారు.

పింఛన్లపై వైద్యబృందం పునఃపరిశీలన

ప్రజాశక్తి - దాచేపల్లి

అనారోగ్య కారణాలతో మంచానికే పరిమితమై రూ.15 వేలు చొప్పున సామాజిక పింఛన్లు పొందున్న మండలంలోని 61లో 40 మందిని వైద్య బృందం బుధవారం పరిశీలించింది. దాచేపల్లి పట్టణంలోని 6 సచివాలయం పరిధిలో 21 మంది, మండలంలోని గ్రామాలపాడు, పొందుగల, శ్రీనగర్, రామాపురం, తక్కెళ్ళపాడు గ్రామాల్లోని 19 మంది లబ్ధిదారుల ఇళ్లకు వైద్య బృందం వెళ్లింది. లబ్ధిదార్ల ఆరోగ్య పరిస్థితి, వైకల్య ధ్రువపత్రాలను తనిఖీ చేశారు. ఈ వివరాలపై ఉన్నతాధికారులకు నివేదిస్తామని బృందం పేర్కొంది. తనిఖీల్లో నగర పంచాయతీ కమిషనర్ అప్పారావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. మిగిలిన 21 మందిని గురువారం పరిశీలిస్తారని ఎంపిడిఒ రత్నం తెలిపారు.

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని కొచ్చర్ల, ఈపూరు, కొండాయపాలెం, ఎ.ముప్పాళ్ల, బొగ్గరం, బోడెపూడివారిపాలెం, కొండ్రముట్ల, అంగలూరు, వనికుంట, బొమ్మరాజుపల్లి గ్రామాల్లోని 23 మంది లబ్ధిదారుల ఇళ్లకు గుంటూరు జిజిహెచ్ వైద్యుల బృందం వరుణ్ కుమార్, రోశయ్య, నాగేంద్రబాబు పరిశీలించారు. వారితోపాటు ఎపిఎం రంగారెడ్డి, వార్డు సచివాలయ కార్యదర్శి అమిత్, ఎఎన్ఎం పాల్గొన్నారు.

ప్రజాశక్తి
గురువారం 9 జనవరి 2025

ఆరోగ్యసహాయకుల పునర్నియామకం కోసం కృషి

ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు హామీ

ప్రజాశక్తి-గుంటూరు

కెఎస్ లక్ష్మణరావుకు సమస్య వివరిస్తున్న యూనియన్ నాయకులు

ఉద్యోగాల నుంచి తొలగించిన వైద్యఆరోగ్య శాఖలోని ఆరోగ్యస హాయకుల పునర్ని యామకం కోసం ఉన్నతాధి కారులతో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు హామీ ఇచ్చారు. గుంటూరు కలెక్టరేట్‌లో బుధవారం ఎమ్మెల్సీ లక్ష్మణరావును కలిసిన ఆంధ్రప్రదేశ్ పారామెడికల్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జివివి. ప్రసాద్ ఆరోగ్యసహా యకులకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. హైకోర్టు తీర్పు పేరుతో రాష్ట్రంలోని 920 మంది ఆరోగ్యసహాయకులను ఒక్కసారిగా తొలగించిన ప్రభుత్వం, అదే హైకోర్టు చెప్పిన విధంగా మెరిట్ ఆధారంగా తిరిగి వారిని పునర్నియామకం చేసుకునే విషయంలో తీవ్ర అలక్ష్యం చేస్తున్నా రన్నారు. ఆరోగ్య సహాయకులను తొలగిం చి నెలరోజులు దాటిపోయినా నేటికీ వారి గురించి అలోచించక పోతుండటంతో ఉద్యోగాలు కోల్పోయిన బాధితులంతా తీవ్ర ఆందోళనలో వున్నారన్నారు. వీరంతా యాభై ఏళ్ల వయస్సుపై బడిన వారే కావడంతో మానసిక వేదనతో ఏమైపోతారో తెలియని విషమ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఇప్పటికే ఈఉద్యోగాలు తొలగింపుతో నలుగురు హఠాన్‌మరణాలతో బలయ్యారన్నారు. మరింతమంది బలికాక ముందే వీరిని తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవాలని కోరారు. ఈ విషయమై వైద్యఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కష్ణబాబు దృష్టికి తీసుకెళ తానని, తప్పనిసరిగా ఆరోగ్యసహాయకుల పునర్నియామకం జరిగేలా ప్రభుత్వానికి తెలియజేస్తామని ఎమ్మెల్సీ లక్ష్మణరావు తెలియజేసారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాల ఏర్పాట్లపై కమిషనర్ సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్

గుంటూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియంలో 12వ తేదీ నుండి జరిగే సంక్రాంతి సంబరాల విజయ వంతానికి నిర్వహణ కమిటీలు కృషి చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశిం చారు. బుధవారం సంక్రాంతి సంబరాల ఏర్పాట్లపై జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సంబరాలు జరిగే స్టేడియంలో మౌళిక వసతుల ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, డిసిపి సూరజ్ కుమార్ పాల్గొన్నారు.

మిస్సింగ్ కేసులు నమోదు

ప్రజాశక్తి -దాచేపల్లి

పట్టణంలోని చేపల గడ్డలో నివాసం ఉండే దానం ఆదిలక్ష్మి సోమవారం నుండి కనిపించడం లేదని భర్త దానం నరేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. మండలంలోని గామాలపాడు గ్రామానికి చెందిన బట్టు పరమేశ్వరరావు గత నెల 15వ తేదీ నుండి కనిపించడం లేదని కుమారుడు సువర్ణ కుమార్ ఫిర్యాదు మేరకు బుధవారం ఈ కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ పాపారావు తెలిపారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని ఒకరు మృతి

ప్రజాశక్తి-ఈపూరు

ఆర్టీసీ బస్సు ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని దుస్మాన్ పేట తండా వద్ద బుధవారం జరిగింది. బొల్లాపల్లి మండలం మూగచింతల పాలెం గ్రామానికి చెందిన కడియం బాలయ్య (42) వినుకొండ లో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తన తల్లి వద్దకు వెళ్లి తిరిగి స్వగ్రామం మూగ చింతలపాలెం వెళుతుండగా మాచర్ల నుండి వినుకొండ వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు దుస్మాన్ పేట తండా మూలమలుపు వద్ద ఢీ కొట్టడంతో బాలయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన ప్రాంతానికి పోలీసులు చేరుకొని వివరాలను నమోదు చేసుకున్నారు. మృతుని భార్య కడియం మరియమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రైలు కిందపడి యువకుడు మృతి

ప్రజాశక్తి తెనాలి

గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద పడి మ చెందాడు. రైల్వే పోలీసుల కథనం ప్రకారం తెనాలి– నిడుబ్రోలు స్టేషన్‌ల మధ్య మోదుకూరు స్టేషన్ సమీపంలో సుమారు 30 నుండి 32 ఏళ్ల మధ్య వయసున్న వ్యక్తి రైలు కింద పడి మతి చెందాడు. సమాచారం అందుకున్న తెనాలి జీఆర్పీ పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించి మతదేహాన్ని వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని, ఆచూకీ తెలిసిన వారు 9440627554 నంబరులో సంప్రదించాలని ఎస్ఐ వెంకటాద్రి కోరారు.

అనుమానాస్పద స్థితిలో యువతి మృతి

ప్రజాశక్తి - విజయపురిసౌత్

యువతి అనుమాస్పదంగా మృతి చెందిన సంఘటన మాచర్ల మండలం విజయపురిసౌత్‌లో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మాచర్ల మండలం విజయపురిసౌత్ కు చెందిన బత్తుల కల్పన (28) ఉరి వేసుకుందంటూ భర్త సురేష్ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాడు. వైద్యులు పరీక్షించి చనిపోయినట్లు నిర్ధారించారు. అనంతరం అనుమానం వచ్చిన వైద్య సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు భర్త సురేష్ ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

సాయంత్రం 6 గంటల తర్వాత ఇసుక తవ్వకాలు లేవు

రీచ్ నిర్వాహకులతో డిఎస్‌పి సమావేశం

ప్రజాశక్తి - కొల్లిపర

ప్రభుత్వ అనుమతులు పొంది ఇసుక త్రవ్వకాల ప్రారంభించిన ఇసుక రీచ్ నిర్వాహకులు ప్రభుత్వం నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని లేనిచో అనుమతులు రద్దుచేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెనాలి డిఎస్పి జనార్ధన్ రావు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బొమ్ము వాణిపాలెం14,15 రీచ్ లు మున్నంగి ఇసుక రీచ్ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ సాయంత్రం 6 గంటల తర్వాత ఇసుక త్రవ్వకాలు జరపరాదని ఆరు తర్వాత ఇసుకలోడుతో వాహనం రోడ్డుపై కనిపించడం వెంటనే వాహనాన్ని సీజ్ చేసి జరిమానా విధిస్తామని తెలిపారు. రీచ్ ల లో జెసిబి మిషన్లు ఉపయోగించడం నిషిద్ధమని తెలిపారు అధిక లోడు చేదరాదని నిర్వాహకులను హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తెనాలి రూరల్ సీఐ బెల్లం శ్రీనివాస్ రావు తాసిల్దార్ సిద్ధార్థ ఎస్సై కోటేశ్వరావు డిప్యూటీ తాసిల్దార్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లులేని పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఇళ్ళు లేని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు కేటాయించాలని సిపిఐ తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కంచర్ల కాశయ్య, సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య కోరారు.సిపిఐ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బుధవారం తాడేపల్లి ప్రకాష్ నగర్ సిపిఐ కార్యాలయం ముందు పేదల నుండి సిపిఐ తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కంచర్ల కాశయ్య, సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య, అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సియం చంద్రబాబు నాయుడు తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పట్టణాల్లోని పేదలకు రెండు సెంట్లు, గ్రామాల్లోని పేదలకు మూడు సెంట్లు, ఇంటికి స్థలం కేటాయించి ఇళ్ళు తామే స్వయంగా నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారని అన్నారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు కేటాయించాలని అన్నారు.

ధైద అమరలింగేశ్వర స్వామి గుడిలో చోరీ

ప్రజాశక్తి - దాచేపల్లి

గురజాల మండలంలోని పులిపాడు గ్రామ సమీపంలో ఉన్న ధైద అమరలింగేశ్వర స్వామి గుడిలో అర్ధరాత్రి చోరీ జరిగిందని బుధవారం పోలీస్ స్టేషన్లో ఈవో పూర్ణచంద్రరావు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. పూజ ముగించుకొని సాయంత్రం పూజారి వెళ్లిపోయిన తర్వాత మంగళవారం అర్ధరాత్రి దొంగల చొరబడి కానుకల హుండీని పగలగొట్టే ప్రయత్నం చేసినా పగలనప్పుడికి స్వామివారి సన్నిధి సమీపంలో ఉన్న సుమారు రూ.తొమ్మిది వేల విలువ చేసే సామాగ్రి, దొంగలించారని తెలిపారు. ఆలయం ప్రాంగణంలో ఉన్న సీసీ కెమెరా ఆధారంగా ఈవో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

IN THE HONOURABLE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL -CUM- IV ADDITIONAL DISTRICT JUDGE (SC ST COURT) AT VIZIANAGARAM
M.O.P. 170/2024

Between:
Kosana Rama Lakshmi and another .....Petitioners
And
Imandi Yuva Kiran and others .....Respondents

R3) D.Srinivasa Rao, S/o. Siva Rama Krishna, aged about 47 years, Hindu, residing at 9-308, Beside Seetharama Kovela, Mangalagiri, Guntur-522503. Driver of lorry bearing no: AP-31-TD-1188.

R4) Vallabhapuram Srinivasa Rao, S/o. Ankama Rao, aged about years, Hindu, residing at 4-90, Neerukonda, Mangalagiri, Guntur-522503, Owner of the lorry bearing no: AP31-TD-1188.

NOTICE

Please take notice that the above named Petitioners filed the above M.O.P. against you for claiming compensation and the matter coming for your apperance and stands posted to **24-1-2025,** on that day your personally or through Advocate attend before the Honourable Court at **10.30 AM** failing which the Honourable Court is decided under the court of Law.

T. Santha Kumar
Advocate for the petitioner
Cell No:7780528099

IN THE HONOURABLE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL -CUM- IV ADDITIONAL DISTRICT JUDGE (SC ST COURT) AT VIZIANAGARAM
M.O.P. 256/2023

Between:
Immandi Appa Rao and another... Petitioners
And
Imandi Yuva Kiran and others ....Respondents

R3) D.Srinivasa Rao, S/o. Siva Rama Krishna, aged about 47 years, Hindu, residing at 9-308, Beside Seetharama Kovela, Mangalagiri, Guntur-522503. Driver of lorry bearing no: AP-31-TD-1188.

NOTICE

Please take notice that the above named Petitioners filed the above M.O.P. against you for claiming compensation and the matter coming for your apperance and stands posted to **24-01-2025**, on that day your personally or through Advocate attend before the Honourable Court at **10.30 AM** failing which the Honourable Court is decided under the court of Law..

T. Santha Kumar
Advocate for the petitioner
Cell No:7780528099

IN THE HONOURABLE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL -CUM- IV ADDITIONAL DISTRICT JUDGE (SC ST COURT) AT VIZIANAGARAM
M.O.P. 257/2023

Between:
Immandi Yuva Kiran.......Petitioner
And
Iffco Tokyo General insurance Co., ltd., and others .....Respondents

R2) D.Srinivasa Rao, S/o. Siva Rama Krishna, aged about 47 years, Hindu, residing at 9-308, Beside Seetharama Kovela, Mangalagiri, Guntur-522503. Driver of lorry bearing no: AP-31-TD-1188.

NOTICE

Please take notice that the above named Petitioner filed the above M.O.P. against you for claiming compensation and the matter coming for your apperance and stands posted to **24-01-2025**, on that day your personally or through Advocate attend before the Honourable Court at **10.30 AM** failing which the Honourable Court is decided under the court of Law..

T. Santha Kumar
Advocate for the petitioner
Cell No:7780528099

నాటు సారా, బెల్లపు ఊటను ధ్వంసం చేస్తున్న పోలీసులు

65 లీటర్ల సారా, 1400 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి- మాచర్ల

నరసరావుపేట ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో మాచర్ల ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామంలో ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ పోలీసులు బుధవారు దాడులు నిర్వహించారు. దాడులలలో 65 లీటర్ల సారా, 1400 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేయటం జరిగిందని మాచర్ల ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ తెలిపారు. ఎక్సైజ్ స్టేషన్ పరిదిలో ఎవరైనా నాటు సారాయి, ఇతర రాష్ట్రాలకు సంభందించిన నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాటు సారాయి, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ అక్రమ అమ్మకాలు గురించి సమాచారం ఉంటే తమకు చేయగలరని వారి పేర్లు వివరాలను గోప్యంగా ఉంచుతామని సిఐ వెంకటరమణ తెలియజేశారు.

పిఎం సూర్యఘర్ పథకానికి 14,550 మంది పేర్ల నమోదు

ప్రజాశక్తి- రెంటచింతల

సౌర విద్యుత్ వినియోగాన్ని పెంచి సామాన్యులపై విద్యుత్తు చార్జీల భారాన్ని తగ్గించాలని ఉద్దేశంతో ఇప్పటివరకు 11 మండలాల్లోనే ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన 14,550 మంది పథకానికి అర్హులుగా భావించి చేపట్టిన సర్వే ఆధారంగా రిజిస్ట్రేషన్ చేసినట్లు విద్యుత్ ఈఈ ఎన్.సింగయ్య తెలిపారు. బుధవారం రెంటచింతలలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మొత్తం ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి విద్యుత్ గృహాలు 30,781 దాకా ఉన్నాయన్నారు. ఈనెల 15వ తేదీ నాటికి పూర్తిస్థాయిలో రిజిస్ట్రేషన్ చేస్తామన్నారు. రెండు కిలో వాట్స్ వాడకానికి రూ.60 వేల సబ్సిడీ ఉందని, ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 శాతం భరిస్తాయని చెప్పారు. రూ.2.50 కోట్లతో ఆర్‌డి ఎస్ఎస్ పథకం (రీవ్యాంపిడ్ డిస్ట్రిబ్యూషన్ స్కీమ్ సెక్టర్) కింద పాల్వాయిలో చేపట్టిన ఫీడర్ మార్పుల పనులు 80 శాతం పూర్తయ్యాయన్నారు. గృహాలకు, వ్యవసాయ పంపుసెట్లుకు వేర్వేరుగా విద్యుత్ లైను సౌకర్యం ఉందన్నారు.

కొలతలు తీసుకుంటున్న సిబ్బంది

ఉపాధి హామీ పనుల తనిఖీ

ప్రజాశక్తి -దాచేపల్లి

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ బృందం బుధవారం పరిశీలన చేపట్టింది. గామాలపాడు, తక్కెళ్లపాడు, రామాపురం, కేసానుపల్లి పనులను పరిశీలించి కొలతలు తీసుకున్నారు. కేసానుపల్లిలో రూ.30 లక్షలతో ఏర్పాటుచేసిన సిసి రోడ్డును, తక్కెళ్లపాడు పంచాయతీలో ఫారం పాండు కొలతలు పరిశీలించారు.

నేడు, రేపు తాగునీటి సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గురు, శుక్రవారాల్లో నరసరావుపేటలో ఉదయం నుండి తాగునీటి సరఫరా నిలిపేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రావిపాడు రోడ్డులోని ప్రధాన పైపు లైనులకు లీకుల మరమ్మతులు చేసి శుక్రవారం సాయంత్రం నుండి యథావిధిగా నీరు సరఫరా చేస్తామని, పట్టణ ప్రజలు నీటిని పొదుపుగా వాడుకొని తమకు సహకరించాలని కోరారు.

బుచ్చిపాపన్నపాలెంలో నేటి నుండి వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సంక్రాంతి సందర్భంగా రొంపిచర్ల మండలం బుచ్చిపాపన్నపాలెంలో గురువారం నుండి 12వ తేదీ ఆదివారం వరకు ఛత్రపతి శివాజీ వాలీబాల్ ఓపెన్ టోర్నమెంట్ జాతీయస్థాయి పోటీలను నిర్వహిస్తామని కమిటీ సభ్యులు బుధవారం తెలిపారు. నాలుగేళ్ల నుండి నిర్వహిస్తున్న ఈ పోటీలకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి 30-40 జట్లు పాల్గొంటాయన్నారు. పోటీల్లో పాల్గొనే జట్టు రూ.500 ఎంట్రీ ఫీజు చెల్లించాలని, విజేతలకు ప్రథమ బహుమతి రూ.50 వేలు, ద్వితీయ బహుమతి రూ.40 వేలు, తృతీయ బహుమతి రూ.30 వేలు, 4వ బహుమతి రూ.20 వేలు, 5వ బహుమతి రూ.10 వేలు చొప్పున అందిస్తామని తెలిపారు. బెస్ట్ బ్లాకర్, బెస్ట్ స్ట్రైకర్, బెస్ట్ లిబ్రో, బెస్ట్ సెంటర్, బెస్ట్ టీమ్‌కు ప్రత్యేక బహుమతులు ఉంటాయని, వివరాలకు కోసం 9666957097, 6303255154, 8008911716 ఫోన్ నంబర్లకు సంప్రదించాలని కోరారు.

రంగవల్లులతో విద్యాసంస్థల్లో సంక్రాంతి శోభ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ముందస్తు సంక్రాంతి సంబరాల్లో భాగంగా భారత ప్రజాతంత్ర యువజన సంఘం (డివైఎఫ్ఐ), భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో నరసరావుపేటలోని మున్సిపల్ బాలికల పాఠశాలలో బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయరాజు మాట్లాడుతూ తమ సంఘాల ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ఇలాంటి పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా, సాంస్కృతిక పోటీలు నిర్వహించి ప్రోత్సహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు నాగమ్మ బాయ్, ప్రేమ్, అజయ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

తెలుగు వారి పండుగలలో సంక్రాంతి పెద్ద పండుగని, భోగి, సంక్రాంతి, కనుమ అని మూడు రోజుల పండుగగా జరుపుకుంటామని కెసిపి సిమెంట్స్ జనరల్ మేనేజర్ వెంకటరమణ అన్నారు. పట్టణంలోని కిడ్స్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించగా ముఖ్యఅతిథులుగా కెసిపి జనరల్ మేనేజర్ వెంకటరమణ, భార్య సుశీలలు హాజరై మాట్లాడుతూ నేటి ఆధునిక తరంలో పండుగల వైశిష్ట్యం, తెలుగు పండుగల పట్ల విద్యార్థుల్లో అవగాహనకు ఇలాంటి వేడుకలు అవసరమన్నారు. సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను, సామాజిక స్పృహను, నైతిక విలువలను తెలియజేస్తూ, ఆరోగ్యాన్ని కలిగించే, ఆయుష్షు వృద్ధి పరిచే ఎన్నో అంశాలతో కూడిన పండుగ సంక్రాంతి అని చెప్పారు. ప్రకృతి, జీవుడు, దేవుడు, పశుపక్ష్యాదుల సమైక్యతను నిరూపిస్తూ, ఆధ్యాత్మికతను కలిగిన గొప్ప పండుగ అని అన్నారు. ఇదిలా ఉండగా విద్యార్థులు హరిదాసు, పల్లెపడుచు వేషధారణలతో అలరించారు. భోగిమంటలు, పొంగళ్లు, బొమ్మల కొలువు, ముగ్గుల పోటీలు ఆటపాటలతో సంబరాలు చేశారు. కార్యక్రమంలో కెసిపి హెచ్ఆర్ శ్రీనివాస్, సమస్థితి మహిళా మండలి సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కెవిఎన్ఆర్‌కె శాస్త్రీ, ఏవో విజయశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక శ్రీమతి గంగినేని కల్యాణి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం, పరిశోధన ఎక్స్టెన్షన్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ప్రాంతీయ జూనియర్ కళాశాలల స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహించగా నూజెండ్ల, చీకటిగలపాలెం, ఉప్పలపాడు, బొల్లాపల్లి ఆదర్శ పాఠశాలలు, బొల్లాపల్లి, ఈపురు కస్తూర్బా గాంధీ పాఠశాలలు, వినుకొండ జూనియర్ కళాశాలల నుండి 158 మంది విద్యార్థినులు 79 టీమ్‌లుగా పాల్గొన్నారు. వినుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులు బి.యేసమ్మ, జె. శ్రీవల్లి మొదటి బహుమతి సాధించంగా, చీకటీగలపాలెం ఆదర్శ పాఠశాల విద్యార్థినులు ఒ.నాగేశ్వరీ ఇ.అభిదేవిక ద్వితీయ బహుమతి, శావల్యాపురం జెడ్‌పి పాఠశాల విద్యార్థినులు వి.తులసి, ఆర్.స్వాతి తృతీయ బహుమతి సాధించారు. ప్రథమ బహుమతిగా రూ.10 వేలను బాలాజీ నర్సింగ్ హోం వినుకొండ డాక్టర్ వై.పల్లవి, ద్వితీయ బహుమతి రూ.7 వేలను ఆర్ఆర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, నరసరావుపేట డాక్టర్ సిహెచ్.శిరీష అజయ్, తృతీయ బహుమతి రూ.5 వేలను న్యూ పల్నాడు మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ తిప్పిశెట్టి మహేష్ ప్రదానం చేశారు. పోటీలకు న్యాయ నిర్ణేతలుగా పడముత్యం రాజు, దేవతి శైలజ, కజ్జయం విజయలక్ష్మి వ్యవహరించారు. పాల్గొన్న ప్రతి కళాశాలకు ప్రోత్సాహక బహుమతులు, విద్యార్థినులకు ప్రశంసా పత్రాలు అందించారు.

టిడ్కో ఇళ్లను పూర్తి చేసి పేదలకు వెంటనే ఇవ్వాలి : సిపిఎం

విలేకర్లతో మాట్లాడుతున్న ఏపూరి గోపాలరావు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణ శివారులో నిర్మించిన టిడ్కో గృహాలను లబ్ధిదార్లకు వెంటనే ఇవ్వాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు డిమాండ్ చేశారు. సిపిఎం పిడుగురాళ్ల, మాచవరం మండల కమిటీల సమావేశం జె.రమణ అధ్యక్షతన స్థానిక ప్రజాశక్తి నగర్‌లోని సిపిఎం కార్యాలయంలో బుధవారం నిర్వహించాఉర. అనంతరం గోపాలరావు విలేకర్లతో మాట్లాడుతూ 2018లో 4480 గృహాలకు శంకుస్థాపన చేశారని, ప్రస్తుతం 300 అడుగుల వైశాల్యం గల ఇళ్లు 2016 నిర్మాణంలో ఉన్నాయని, 360 అడుగుల వైశాల్యంలో నిర్మించిన ఇళ్లు 816, మొత్తంగా 2832 గృహాలు నిర్మించారని చెప్పారు. వీటికి సంబంధించి విద్యుత్, శానిటరీ తదితర పనులు అసంపూర్తిగా ఉండటంవల్ల నివాసానికి అనువుగా లేవని, ఆ పనులను సత్వరం పూర్తి చేసి లబ్ధిదార్లకు అప్పగించాలని కోరారు. ఈ అంశంలో రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వాలు వ్యవహరించాలన్నారు. రెక్కల కష్టాన్నే నమ్ముకున్న పేదలు ఎంతో ఆశతో రూ.వేలకువేలు చలానాలు చెల్లించి నేటికీ ఇళ్లు దక్కక నిరాశలో ఉన్నారని ఆవేదన వెలిబుచ్చారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు చొప్పున పేదలకు కేటాయించడంతోపాటు ఇళ్లు నిర్మించాలని కోరారు. లేకుంటే ఆందోళనకు పూనుకుంటామన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు, షేక్ మస్తాన్‌వలి, బి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పుస్తకమే మనకు మంచి నేస్తం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

పుస్తక పఠనం మంచి అలవాటని, మేథస్సు పెరుగుతుందని కొప్పునూరు జెడ్‌పి పాఠశాల హెచ్ఎం ఐవి నాగమణి అన్నారు. పాఠశాలలోని గ్రంథాలయ పుస్తక ప్రదర్శనను బుధవారం ఏర్పాటు చేశారు. హెచ్ఎం మాట్లాడుతూ బాల్యం నుండి పఠనాసక్తిని అలవరచుకోవాలని, సంక్రాంతి సెలవుల్లో ప్రతిరోజూ ఒక గంట కథలు, జనరల్ నాలెడ్జ్, వంటి పుస్తకాలు చదవాలని విద్యార్థులకు సూచించారు. పుస్తకాలు మంచి స్నేహితునితో సమానమని, మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, అబ్దుల్ కలాం, వివేకానంద వంటి మహనీయల జీవిత చరిత్రలు చదివి ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పౌలురాజు, అప్పారావు, శ్రీనివాసరావు, పెదయాసప్, రామ్మోహన్, మధుబాబు, నారాయణ ప్రసాద్, నాగమణి పాల్గొన్నారు.

కందుల కొనుగోలుకు తొలిగా 41 కేంద్రాలు : జెసి

క్వింటాళ్‌కు రూ.7550 మద్దతు ధర - ఈ-క్రాప్‌లో నమోదు చేసుకున్న వారు అమ్ముకోవచ్చు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రైతులు పండించిన కందులను రైతుసేవ కేంద్రాల ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని, దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే ధనుంజయ్ సూచించారు. జిల్లాలో 67,270 ఎకరాల్లో కంది సాగైందని, 50,879 మెట్రిక్ టన్నులు దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారని చెప్పారు. వీటిని జిల్లాలోని 28 మండలాల్లోని 387 రైతుసేవా కేంద్రాల్లో కొంటామన్నారు. తొలి విడతలో 41 కొనుగోలు కేంద్రాల ద్వారా మార్క్‌ఫెడ్ నిర్ణయించిన మద్దతు ధర క్వింటాళ్ రూ.7550 చొప్పున కొనుగోలు చేస్తామని తెలిపారు. కొన్న పంటను రైతుసేవా కేంద్రాల నుండి మార్క్‌ఫెడ్ నిర్ణయించిన వాహనాల ద్వారా సిడబ్ల్యూసి సత్తెనపల్లికి చేరవేస్తామన్నారు. ఈ-క్రాప్‌లో కంది పంటను నమోదు చేసుకున్న రైతులు తమ పంటను అమ్ముకోవడానికి గురువారం నుండి నమోదు చేసుకోవాలని సూచించారు.

ఫిర్యాదుల పరిష్కారానికి మార్గాలు కనిపెట్టండి

ఇటీవల నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ఫిర్యాదులకు మెరుగైన పరిష్కార మార్గాలు కనిపెట్టాలని అధికారులకు జెసి సూచించారు. ఈ మేరకు నరసరావుపేట కలెక్టరేట్‌లోని ఫిర్యాదుల పరిశీలనను జెసి పరిశీలించారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పని చేయాలని. భూ సమస్యలకు సరైన పరిష్కారం చూపాలని అన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, సర్వేయర్లు, ఆర్ఐలు, విఆర్ఒలు పాల్గొన్నారు.

మతోన్మాద బిజెపిని వ్యతిరేకించండి : సిపిఎం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

భారత రాజ్యాంగాన్ని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఖూనీ చేస్తుందని, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు అన్నారు. బుధవారం ఎం.టి.ఎం.సి పరిధిలోని గుండిమెడ గ్రామంలో బిజెపి కబంధహస్తాల నుండి రాజ్యాంగాన్ని కాపాడాలని, మతసామరస్యాన్ని కాపాడుకోవాలని కోరుతూ సిపిఎం శ్రేణులు ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తూ, విస్తత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ బిజెపి మూడవసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చి, మనువాదాన్ని అమలు చేసేందుకు, రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తుందని ఆయన విమర్శించారు. పార్లమెంటు సాక్షిగా బిజెపి మంత్రి అమిత్ షా అంబేద్కర్ పేరును అవమాన పరుస్తూ మాట్లాడడం బిజెపి దిగజారుడు తనానికి నిదర్శనంగా మారిందని ఆయన అన్నారు. భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థకు తూట్లు పొడిచే విధంగా నిరంకుశ పరిపాలన చేస్తున్న బిజెపిని వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా దేశ సమైక్యతను దెబ్బతీసే విధంగా కులాల మధ్య మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్న బిజెపి పరిపాలనలో దళితులపైన, మహిళల పైన విపరీతంగా దాడులు పెరిగాయని ఆయన మండిపడ్డారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పథకాన్ని నీరు కార్చే విధంగా చట్టాలు చేస్తున్న నరేంద్ర మోడీ

గుండి మెడలో సిపిఎం ప్రచారంలో మాట్లాడుతున్న ఈమని అప్పారావు

ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని ఆయన అన్నారు. బిజెపి అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ, ప్రజల పక్షాన సిపిఎం నికరంగా నిలబడి పోరాటం చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, సిపిఎం మండల నాయకులు నాగ పోగు విజయరాజు, హోచ్‌మిన్, ఇస్సాకు, ఎం సాంబయ్య, అంజి తదితరులు పాల్గొన్నారు.

32వ రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

అక్రమ లాకౌట్ కారణంగా నష్టపోయిన ఎసిసి కార్మికులకు నష్టపరిహారాన్ని చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు అన్నారు. బుధవారం తాడేపల్లి పట్టణ పరిధిలోని ఎసిసి కార్మికుల రిలే నిరాహార దీక్షలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ గత 32 సంవత్సరాలుగా ఎసిసి కార్మికులు తమకు రావాల్సిన నష్టపరిహారం కోసం న్యాయం పోరాటం చేస్తున్నారని, పాలక పక్షాలు నిర్లక్ష్యం వహించడం దుర్మార్గమన్నారు. కార్మిక కుటుంబాలు అనారోగ్య పాలై చనిపోతున్న, ఎసిసి యాజమాన్యం కానీ, ప్రభుత్వాలు కానీ కనికరం చూపకపోవడం కార్మికుల పట్ల చిత్తశుద్ధి లేదని ఆయన విమర్శించారు. లేబర్ కోర్టు తీర్పులను సైతం లెక్క చేయకుండా, అహంకార పూరితంగా కార్మికు లను ఇబ్బం దులు గురిచేయడం సరైన పద్ధతి కాదని దుర్గా రావు అన్నారు. ఇప్పటికైనా కార్మికులకు రావలసిన

నష్టపరి హారాన్ని రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని, కార్మికులకు ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. దీక్షలో కూర్చున్న వారు వేముల లక్ష్మి, పి విజయ, వై యెహోషువ, సిహెచ్ పిచ్చయ్య, వేము రోజు వేణి తదితరులు ఉన్నారు. ఈ దీక్షలకు మద్దతుగా ఎసిసి కార్మిక పోరాట కన్వీనర్ కూరపాటి స్టీవెన్, కే ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్ ప్లాన్ ను పరిశీలిస్తున్న ఎంఎల్ఏ మాధవి

ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ

గుండిమెడలో దళితుల సమస్యలు తెలుసుకుంటున్న నాయకులు

రహదారులు, డ్రెయిన్లకు శంకుస్థాపన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 21వ డివిజన్‌లో రూ.1.91 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గల్లా మాధవి బుధవారం శంకుస్థాపన చేశారు. డివిజన్‌లో సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. భాను ప్రసాద్ కాలనీలో రూ.41.40 లక్షలతో రోడ్ల నిర్మాణంకు, శశాంక్ గోయల్ కాలనీ మెయిన్ రోడ్డులో రూ.50 లక్షలతో రోడ్లు, డ్రైన్ల నిర్మాణంకు, అబ్దుల్ కలాం 1వ లైన్ లో రూ.48 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణంకు, కష్ణ బాబు కాలనీ "0" లైన్ లో 52లక్షలతో సీసీ డ్రైన్ల నిర్మాణంకు ఆమె శంకుస్థాపన చేశారు. గల్లా మాధవి మాట్లాడుతూ తొలి నుండి అభివద్ధికి నోచుకోని శివారు ప్రాంతాల పై దష్టి పెట్టానని, ఇందులో భాగంగానే నిత్యం అభివద్ధి పనుల పై సమీక్షలు చేసి, పనులు ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఎన్నికల ప్రచార సమయంలో తాను ఈ డివిజన్ లోకి వచ్చినప్పుడు కనీసం సరైన రోడ్లు లేవని, పారిశుధ్యం పడకవేసిందని, దీని వలన తాము తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నామని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారని, గెలిచిన అనంతరం క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్యలను పరిశీలించానన్నారు. గత సంవత్సరం ఆగస్టు నెలలో కోదండ రామయ్య నగర్ 2,3 లైన్లలో రూ. 80 లక్షలతో 600 మీటర్ల సీసీ రోడ్డు కు శంకుస్థాపన చేశామని ఎమ్మెల్యే గుర్తు చేశారు. 21వ డివిజన్ ను ఆదర్శవంతమైన డివిజన్ గా తయారు చేస్తానన్న మాటకు కట్టుబడి, మొత్తం 2కోట్ల 71లక్షల 40వేలతో అభివద్ధి పనులు చేస్తున్నామని, గుంటూరు పశ్చిమ నియోజకవర్గములో ఎక్కడా కూడా రోడ్ల, డ్రైన్ల సమస్యలు లేకుండా, నియోజకవర్గం మొత్తం అభివద్ధి చేస్తానన్ని ఎమ్మెల్యే హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్న మస్తాన్ వలి, చెన్నంశెట్టి శ్రీకాంత్, కంచర్ల సాంబశివరావు,కదిరి సంజయ్,ఆళ్ల హరి,విజయ లక్ష్మి, బాబు ఖాన్ పాల్గొన్నారు.

ముక్కోటి సందర్భంగా భారీ పోలీసు బందోబస్తు

ప్రజాశక్తి మంగళగిరి : ఈనెల 10న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో జరిగే ముక్కోటి ఏకాదశి సందర్భంగా భద్రత ఏర్పాట్లను బుధవారం సాయంత్రం గుంటూరు జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ సుమారు లక్ష మంది భక్తులు వస్తారని ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భద్రత ఏర్పాట్లు పోలీస్ శాఖ ఏర్పాటు చేసిందని తెలిపారు. ప్రత్యేకంగా పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎప్పటి కప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. 24 గంటలు పాటు 300 మంది సిబ్బందితో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. వీఐపీల కోసం, సాధారణ భక్తుల కోసం వేరువేరుగా క్యూలో ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు, అలాగే వాహనాలు పార్కింగ్ చేసుకునేందుకు మూడు ప్రాంతాల్లో ఏర్పాటు చేయటం జరిగిందన్నారు అక్కడ తమ వాహనాలను నిలుపుకోవాలన్నారు. ముక్కోటికి వచ్చే భక్తులందరూ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం అధికారులకు సిబ్బందికి సహకరించాలని చెప్పారు. ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో స్పెషల్ డిఎస్పి సీతారామయ్య, మంగళగిరి పట్టణ సిఐ డి వినోద్ కుమార్, రూరల్ సీఐ వై శ్రీనివాసరావు, రూరల్ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్, శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవ స్థానం సహాయ కమిషనర్ అన్నపురెడ్డి రామకోటి రెడ్డి పాల్గొన్నారు.

గుండిమెడ దళితవాడలో వ్యకాస సర్వే

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని గుండిమెడ గ్రామంలో దళితులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బుధ వారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు మాట్లాడుతూ గుండిమెడ గ్రామంలో ప్రధానంగా దళితపేటలలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని అన్నారు. పరిసరాలలో వాడిన వ్యర్థపు నీరు, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేనందున ఎక్కడి దక్కడే నిలిచిపోయి, దోమలు ప్రభలుతున్నాయని దీనివలన దళితులు జబ్బుల బారిన పడే పరిస్థితి ఏర్పడుతుందని, వెంటనే డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, సైడ్ కాలవలు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. దళిత స్మశాన స్థలం ఆక్రమణకు గురికాకుండా, ప్రహరీ గోడ నిర్మించాలని, దళిత వాడలో కమ్యూనిటీ భవనాన్ని నిర్మించాలని, రీడింగ్ రూములు నిర్మించాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకుల దృష్టికి దళితులు తీసుకువచ్చారని ఆయన తెలిపారు. కార్యక్రమ ంలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కష్ణ, కెవిపిఎస్ తాడేపల్లి మండల నాయకులు నాగ పోగు విజయరాజు, వర బాబు, పి నాగేశ్వరరావు, మేకల రవి, యోహాన్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న దేహదారుఢ్య పరీక్షలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పోలీస్ పరేడ్ మైదానంలో కానిస్టేబుల్ దేహ దారుఢ్య పరీక్షలు బుధవారం కొనసాగాయి. ఈ పరీక్షలకు 305 మంది హాజరవగా, వారిలో 74 మంది సంబంధిత ధ్రువ పత్రాలు లేకపోవడంతో వెనుతిరిగారు. మిగిలిన 231 మంది అభ్యర్థులకు శరీర కొలత పరీక్షలు(ఫిజికల్ 24 మంది చాతి కొలతలు సరిపోకపోవడం వల్ల తిరస్కరించారు. మిగిలిన 206 మందికి 1600 మీటర్ల పరుగు పందెం నిర్వహించగా 27 మంది అనర్హులు కాగా 179 మంది తదుపరి పరీక్షల కొరకు అర్హత సాధించారు. 179 మందికి 100 మీటర్ల పరుగు పందెం నిర్వహించగా వారిలో 100 మంది అర్హత సాధించగా 79 మంది అనర్హత గురయ్యారు. 179 మందికి లాంగ్ జంప్ నిర్వహించగా వారిలో 168 మంది అర్హత పొందారు. 11 మంది అనర్హత పొందారు. మొత్తం 231 మంది కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించగా వారిలో 169 మంది అర్హత సాధించారు. మిగతా వారు అనర్హులు అయ్యారు. కానిస్టేబుల్ దేహ దారుఢ్య పరీక్షల నిర్వహణ తీరును ప్రతి ఘట్టంలో స్వయంగా పరిశీలించి, పరీక్షల నిర్వహణ అధికారులకు అభ్యర్థులకు ఎస్పి సూచనలు చేశారు. అదనపు ఎస్పిలు సుప్రజ, హనుమంతు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సైన్స్‌ఫెయిర్‌లో సత్తా చాటిన జెడ్‌పి హైస్కూల్ విద్యార్థిని నజ్మా

ప్రజాశక్తి - చేబ్రోలు

రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లో చేబ్రోలు జడ్‌పిహెచ్ హైస్కూల్ విద్యార్థిని ఎస్‌కె నజ్మా సత్తాచాటిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం ఏడు కొండలు గురువారం తెలిపారు. జనవరి 7, 8తేదీల్లో విజయవాడ రూరల్ మురళి రిసార్ట్‌లో జరిగిన రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాకోడూరు విద్యార్థిని ఎస్‌కె నజ్మా ఉత్తమ ప్రతిభ కనపరిచి విజయం సాధించిందన్నారు. ఈ విజయంతో జనవరి 21 నుంచి 25 వరకు పుదుచ్చేరిలో జరిగే సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్ ప్రాజెక్టులో ఆంధ్ర ప్రదేశ్ తరుపున పాల్గొనేందుకు నజ్మా ప్రాజెక్టులను ఎంపిక చేయటం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారిణి సి.వి. రేణుక రాష్ట్రస్థాయిలో విజేతగా నిలిచిన విద్యార్థిని మరియు గైడ్ టీచరు అరుణ కుమారిని అభినందించారని తెలిపారు. జిల్లాస్థాయి పోటీ పరీక్షల్లో విశిష్ట ప్రతిభ చూపిన ఎస్కే నజ్మా కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

అర్జీలపై క్షేత్రస్థాయిలో కమిషనర్ పరిశీలన

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజలు గ్రీవెన్స్‌లో అందించే అర్జీల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, సమస్యను సమగ్రంగా పరిశీలించి, శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. బుధవారం కమిషనర్ గ్రీవెన్స్, డయల్‌యువర్ కమిషనర్‌కి అందిన అర్జీలకు సంబంధించి నల్లచెరువు, లక్ష్మీనగర్, సాయినగర్, విద్యానగర్ ప్రాంతాల్లో పర్యటించి అర్జీదారులతో మాట్లాడారు. సమస్యపై చర్చించి, పరిష్కార చర్యలపై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.నల్లచెరువు 18వ లైన్‌లో నూరుశాతం ఇంటింటి చెత్త సేకరణ చేయాలని, రోడ్లకు ప్యాచ్‌వర్క్‌లు చేయాలని, నల్లచెరువు మెయిన్‌రోడ్డులో మేజర్ డ్రైన్‌పై ఆక్రమణలు తొలగించాలని ఆదేశించారు. అలాగే లక్ష్మీనగర్, సాయి నగర్‌ల్లో వ్యాధికారక క్రిములకు ఆవాసంగా ఉన్నఖాళీ స్థల యజమానులను నోటీసులు ఇవ్వాలని, డ్రైన్లనిర్మాణాలకు, ప్రస్తుతం ఉన్న డ్రైన్లకు కల్వర్ట్ ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఏఈని ఆదేశించారు. నల్లచెరువులోని అన్న క్యాంటీన్ ని పరిశీలించి, క్యాంటీన్ పరిసరాల్లో పరిశుభ్రం

2వ రోజుకు క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

జనసేన నాయకులు జొన్న రాజేష్, టీడీపి నాయకులు గాదె వినయ్ ఆధ్వర్యంలో మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని ఉండవల్లి దేవుడు మాన్యం గ్రౌండ్లో తాడేపల్లి సూపర్ లీగ్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు బుధవారం రెండో రోజు అట్టహాసంగా సాగాయి. రెండో రోజు పోటిల్లో జనసేన పార్టీ తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, రాష్ట్ర ఐటి కోర్డినేటర్ చావ్వకుల కోటేష్ బాబు పద్మశాలి డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పర్వతం మధు పాల్గొన్నారు. రెండో రోజు మొత్తం 5 మ్యాచ్ లు జరగగా మొదటి మ్యాచ్ ఆన్స్టాపాబుల్, రెండవది తేజ 11, మూడవది సీతానగరం 11,నాల్గొది మహానాడు 11, ఐదో మ్యాచ్ యూసి 11 విజయం సాధిం చాయి. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు,ం ాష్ట్ర ఐటి కో ఆర్డినేటర్ చావ్వకుల కోటేష్ బాబు, పద్మశాలి డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పర్వతం మధు, ఉండవల్లి గ్రామ ఉపాధ్యక్షులు నక్క రాజేష్ జాతీయ కాపు సంఘం ఉపాధ్యక్షులు, యర్రం శెట్టి రాము, తదితరులు పాల్గొన్నారు.

రైతాంగం సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-పెదకూరపాడు

రైతుల సమస్యలు పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ కోరారు. బుధవారం మండలంలోని పొడపాడు గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను కార్యాలయాలు చుట్టూ తిప్పకుండా పనులు చేయాలన్నారు. తహసిల్దార్ దానియేలు మాట్లాడుతూ నిబంధనల మేరకు ఉన్న భూ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. పొడపొడులో రైతుల నుంచి 13 దరఖాస్తులు, లింగంగుంట్ల గ్రామంలో 13 దరఖాస్తులు అందినట్లు చెప్పారు.

పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ : ఎంఈవో

ప్రజాశక్తి - దాచేపల్లి

పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంఈవో పినాకపాణి అన్నారు. బుధవారం రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. విద్యార్థులకు అదనపు స్టడీ అవర్స్ నిర్వహించారు. పరీక్షలంటే భయం పోయేలా చూడాలన్నారు. మండలంలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడూ ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

13న పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఈ నెల 13న పసుమర్రులోని డీఆర్ఎన్ఎస్‌సీవీఎస్ డిగ్రీ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించనున్నట్లు విద్యార్థుల సంఘం అధ్యక్షులు తాళ్ల అంజిరెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ సుమారు 13 ఏళ్లుగా క్రమం తప్పకుండా పూర విద్యార్థుల కలయిక నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

జంగిల్ క్లియరెన్స్ పనులకు శ్రీకారం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నాగార్జునసాగర్, విజయపురిసౌత్‌లో జంగిల్ క్లియరెన్స్ పనులను కూటమి నేతలు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాచర్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ కర్త భూసా రామాంజనేయులు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సొంత నిధులతో విజయపురిసౌత్‌లో రహదారుల వెంట జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో విజయపురిసౌత్ టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు, తెలుగు యువత కార్యదర్శి సైదారావు, జనసేన మండల అధ్యక్షుడు సాంబశివరావు, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

నూతన రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే పరిశీలన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణంలోని 60 అడుగుల రోడ్ లోని సిబిఐటి స్కూల్ బజార్ ను బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు సందర్శించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతాలలో నూతన రోడ్లు, కాలువలు నిర్మించేందుకు ఆ ప్రాంతవాసులు, కూటమి నాయకులతో కలిసి పరిశీలించారు.

హామీలను విస్మరించిన కూటమి ప్రభుత్వం

రేపటి నుంచి మున్సిపల్ కార్మికుల రిలే నిరాహార దీక్షలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

తమ డిమాండ్ల పరిష్కారం కోరుతూ మున్సిపల్ కార్మికులు గత ఏడాది ఎన్నికల ముందు 17 రోజులపాటు నిరవధిక సమ్మె చేపట్టారు. ఆ సమయంలో కార్మికుల సమస్యల పరిష్కారానికి.. అప్పటి ప్రభుత్వంతోపాటు.. నాటి ప్రతిపక్ష, ప్రస్తుత కూటమి పార్టీల నేతలు హామీలిచ్చారు. ఏడాది గడస్తున్నప్పటికీ.. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రస్తుత కూటమి నాయకులు అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో మరోమారు ఆందోళన బాట తప్పదని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్, సిఐటియు పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్. సిలార్ మసూద్ అన్నారు. హామీల సాధనకు శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట రిలే నిరాహారదీక్ష లు చేపట్టనున్నట్లు తెలిపారు.

సమ్మె కాలపు ఒప్పందాలు అమలు చేయాలి..

ఈ సందర్భంగా మసూద్ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ ప్రయోజనాలు, ఎక్స్‌గ్రేషియో, దహన సంస్కారాలకు రూ.20 వేలు, ఇంజనీరింగ్ కార్మికులకు వేతనాల పెంపు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పర్మినెంట్ కార్మికులకు సరండర్ లీవ్‌లు తదితర హామీలను అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడిచినా సమ్మె కాలపు ఒప్పందాలు, జీవోలు జారీ చేయలేదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మున్సిపల్ శాఖామంత్రి డాక్టర్ పి.నారాయణ, ఉన్నతాధికారులను యూనియన్ రాష్ట్ర నాయకులు అనేక పర్యాయాలు కలిసి విన్నవించినా స్పందన లేదన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక లోకాన్ని సిఐటియు ఆధ్వర్యంలో ఐక్యం చేసి పోరాటం చేస్తామన్నారు. పెరిగిన ఇంటి అద్దెలు, విద్యుత్ చార్జీలు, నిత్యావసర సరుకుల ధరలతో.. పెరగని వేతనాలతో కార్మిక కుటుంబాలు పస్తులతో గడపాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంజనీరింగ్ కార్మికులకు జిఓ నంబరు 36 ప్రకారం జీతాలు చెల్లించాలని కోరారు. ఏళ్లుగా పనిచేస్తున్న ఎన్ఎంఆర్, బదిలీ, కోవిడ్ కార్మికులను మున్సిపల్ కార్మికులుగా గుర్తించాలన్నారు. క్లాప్ డ్రైవర్ల వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

మొక్కజొన్న రైతులకు ఈ-పంట నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి-అచ్చంపేట

మొక్కజొన్న, వేరుశనగ సాగు చేసిన రైతులు ఈ-పంట నమోదును రైతు భరోసా కేంద్రాల వద్ద చేసుకోవాలని అచ్చంపేట మండల వ్యవసాయ అధికారి పి.వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని కస్తల గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. తెగులు నివారణకు పలు సూచనలు చేశారు.

బెల్లంకొండ: బెల్లంకొండ మండలం కందిపాడు, చంద్రాజుపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ అధికారి డి.కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కంది, పొగాకు పంటలను, వరి నారు మడులను సందర్శించారు. వివిధ మెలకువలను, చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను ఆయన వివరించారు.

అవగాహన కల్పిస్తున్న అధికారులు

పలు గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

యడ్లపాడు : సొలస, మైదవోలు, లింగారావుపాలెం గ్రామాల్లో బుధవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని నిర్వహించారు. డేటా సెంటర్ శాస్త్రవేత్త డాక్టర్ నాగేష్, డిఆర్‌సి డీడీఏ శివకుమారి, ఏడీఏ మస్తానమ్మ, వ్యవసాయ అధికారి సి.హెచ్.సరిత క్షేత్ర స్థాయిలో పర్యటించి.. సాగు చేస్తున్న శనగ, మొక్కజొన్న పైర్లను పరిశీలించారు. ప్రస్తుతం 30-35 రోజుల వ్యవధిలో ఉన్న మొక్కజొన్న పంటను కత్తెర పురుగు ఆశిస్తున్నందున నివారణకు 5 మిల్లీ లీటర్ల వేప నూనె లీటరు నీటితో పాటుగా క్లోరాన్‌ట్రినిపోల్ 60 మిల్లీలీటర్లు ఎకరాకు.. లేకుంటే కార్బోఫురన్ 3జి గుళికలు ఎకరాకు 3 కిలోల ముల్వలో పడే విధంగా పిచికారీ చేసుకోవాలని సూచించారు.

ముక్కోటి ఏకాదశికి మట్టపల్లి సిద్ధం

ప్రజాశక్తి -దాచేపల్లి

ఉభయ తెలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన మండలంలోని కృష్ణానదికి సమీపంలో ఉన్న మట్టపల్లి గ్రామంలో స్వయంభువుగా వెలసిన శ్రీ మట్టపల్లి లక్ష్మీ నృసింహ స్వామి ఆలయం వైకుంఠ ఏకాదశి (ముక్కోటి) ఉత్సవాలకు సర్వాంగ సుందరాంగ ముస్తాబయింది. అత్యంత ప్రాచీనమైన మట్టపల్లి లక్ష్మీ నృసింహ స్వామి సన్నిధిలో ధనుర్మాస వైకుంఠ ఏకాదశి, వైశాఖ మాసంలో బ్రహ్మోత్సవాలు వైభవోపేతంగా నిర్వహిస్తామని ఉత్సవ నిర్వహణ కమిటీ ప్రతినిధులు తెలిపారు ఈ నెల 9,10వ తేదీల్లో ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు దేవస్థాన చైర్మన్ మట్టపల్లిరావు, విజయ్ కుమార్, ఈవో సిరికొండ నవీన్ తెలిపారు.

మేజర్ కాలువల్లో పూడికతీత పనులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

మండలంలోని లింగంగుంట్ల మేజర్ కాలువ పూడికతీత పనులను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ బుధవారం ప్రారంభించారు. శివారు భూములకు సాగునీరు అందేవిధంగా మేజర్ కాలువలో ఉన్న తుటికాడ, గురపు డెక్కను చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డి.నాగేశ్వరరావు, ఆళ్ల అమరేశ్వరరావు, సాంబయ్య, కోమటినేని శ్రీనివాసరావు, మందడి సాంబశివరావు, ఈఈ మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం

బతినేని గంగాధర్‌రావు పేరుతో సామాజిక సేవా కార్యక్రమాల్ని ఆయన మిత్రమండలి చేపట్టడం అభినందనీయమని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని పరివర్తన ఆశ్రమ పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన గంగాధర్ ఐదవ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. 30 మంది విద్యార్థులకు నూతనన వస్త్రాలు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం చేశారు.

పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కన్నా

బ్యాడ్మింటన్ పోటీల బ్రోచర్ల ఆవిష్కరణ

సత్తెనపల్లి రూరల్ : వావిలాల ఇండోర్ స్టేడియంలో నియోజకవర్గ స్థాయిలో ఈ నెల 11 నుంచి జరగనున్న షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు సంబంధించిన బ్రోచర్లను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ బుధవారం ఆవిష్కరించారు. టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



సత్తెనపల్లి వైసీపీ ఇన్‌ఛార్జిగా సుధీర్ భార్గవ్‌రెడ్డి!

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సత్తెనపల్లి నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జిగా నరసరావుపేటకు చెందిన ప్రముఖ ఎముకల వైద్యులు డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డిని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నియమించినట్టు తెలిసింది. 2019 ఎన్నికలలో వైసిపి తరపున సత్తెనపల్లి నుంచి గెలుపొంది రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రిగా పని చేసిన అంబటి రాంబాబు.. 2024 సార్వత్రిక ఎన్నికలలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ చేతిలో ఓడిపోయారు. వైసిపి అధినేత వైఎస్. జగన్మోహన్ రెడ్డి అంబటిని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా నియమించి గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్ష పదవి కట్టబెట్టారు. దీంతో సత్తెనపల్లి నియోజకవర్గ బాధ్యతలు గజ్జల సుధీర్ భార్గవరెడ్డికి అప్పగించారు.

నైతిక విలువలు అలవర్చుకోవాలి

ప్రజాశక్తి - యడ్లపాడు

విద్యార్థులు నైతిక విలువలు అలువర్చుకోవాలని, నిజాయితీగా ఉండాలని స్థానిక నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల హెచ్‌ఎం పోపూరి సృజన, పోపూరి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం యడ్లపాడు గ్రామంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 8, 9, 10 తరగతి విద్యార్థులకు టాలెంట్ నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆర్గనైజేషన్ ప్రతినిధులు జీవన్, సుబ్బారావు, నాగేశ్వరరావు, సైదా తదితరులు పాల్గొన్నారు.

ఖోఖో పోటీల్లో వాగ్దేవి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గుంటూరు జిల్లా విజ్ఞాన్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో అక్కడి క్రీడా మైదానంలో రెండు రోజులపాటు ఖోఖో స్రవంతి స్పోర్ట్స్ మీట్ - 2025 నిర్వహించారు. ఈ పోటీలలో నరసరావుపేట వాగ్దేవి డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచి ప్రథమ స్థానంలో నిలిచారని కళాశాల ప్రిన్సిపాల్ కపిలవాయి రాజేంద్రప్రసాద్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు మాట్లాడుతూ.. తమ కళాశాలలో విద్యార్థులకు విద్యతో పాటు ఆటలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. తమ విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ చాటారని తెలిపారు. విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు కాట్ల రామకోటేశ్వరరావు, ఓగూరి నాగేశ్వరరావు, మద్దుల కోటేశ్వరరావు, సూదా సురేష్ బాబు, పాశం కృష్ణారావు తదితరులు అభినందించారు.

దక్షిణ భారత సైన్స్ ఫెయిర్‌కు పల్నాడు విద్యార్థి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఈ నెల 7,8 తేదీలలో విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి విద్య ,వైజ్ఞానిక ప్రదర్శన పోటీలలో దాచేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి దిలీప్ "అంబు బ్యాగ్"ప్రదర్శనతో త్వరలో పాండిచ్చేరిలో జరగబోయే దక్షిణ భారత విద్యా వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక అయ్యాడు. ఈ సందర్భంగా రాష్ట్ర సమగ్ర శిక్ష సంచాలకులు బి.శ్రీనివాస్, ఎస్.సి.ఈ.ఆర్టీ డైరెక్టర్ ఎం.కృష్ణారెడ్డి దిలీప్‌ను ఘనంగా అభినందించారు.

సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. జాగ్రత్త!

- సమీపంలోని పోలీస్‌స్టేషన్‌లో సమాచారమివ్వండి
- ఆయా ప్రాంతాల్లో సీసీ కెమెరాలతో నిఘా
- డీఎస్పీ జనార్ధనరావు

ప్రజాశక్తి-తెనాలి

సంక్రాంతి పండగకు ఇళ్లకు తాళాలు వేసి వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రజలు కచ్చితంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని డీఎస్పీ బి.జనార్ధనరావు చెప్పారు. స్థానిక కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ.. తాళం వేసి ఉన్న ఇళ్లలో కూడా దొంగతనాలు జరుగుతున్న సంఘటనలను దృష్టిలో ఉంచుకొని ,వాటిని అరికట్టేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాల్సిందిగా కోరారు. ఊరెళ్లదలచిన వారు తమ ఇంటి చిరునామాతో పోలీసులకు సమాచారం ఇస్తే.. నిఘా కెమెరాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. గతంలో చెప్పిన విధంగా లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం(ఎల్‌హెచ్‌ఎంఎస్)ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాగులలో నగదు, ఆభరణాలు తీసుకువెళ్లేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పండగ సందర్భంగా పలు ప్రాంతాల్లో గతంలో కోడిపందాలు, పేకాట నిర్వహించే వారని.. కోర్టు ఉత్తర్వుల మేరకు వాటన్నింటిపై నిషేధం అమలులో ఉన్న విషయాన్ని ప్రజలు

గుర్తించాలన్నారు. అలాంటివి చూడటానికి గానీ, పాల్గొనేందుకు గానీ వెళ్లడం నేరమని తెలిపారు. పోలీసుల దాడులలో పట్టుపడితే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో పండగ జరుపుకోవాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

అమ్మవారి ఆలయ హుండీ లెక్కింపు

ప్రజాశక్తి-దుగ్గిరాల

మండలంలోని కంఠంరాజు కొండూరు గ్రామ శివారులో వేంచేసి ఉన్న శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానం హుండీని బుధవారం లెక్కించారు. 12 లక్షల 66 వేల 245 రూపాయలు కానుకల రూపంలో వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.సునీల్‌కుమార్ తెలిపారు. దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సిహెచ్ వెంకట శ్రీనివాసులు, వ్యవస్థాపక ధర్మకర్త డి.రంగ ప్రసాద్ సమక్షంలో లెక్కింపు చేపట్టారు.

అవయవదానంపై అవగాహన

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

అవయవదానంపై అవగాహన కార్యక్రమాన్ని సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్, ఆలిండియా బాడీ అండ్ ఆర్గాన్ డోనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మకూరు నిర్మల ఫార్మసీ కళాశాలలో బుధవారం నిర్వహించారు. యువజన క్రీడోత్సవాలలో భాగంగా విద్యార్థులకు అవయవ దానాన్ని ప్రతిబింబించే టీషర్ట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ముక్కాల కిరణ్ బాబు, కార్యదర్శి కొండవీటి నర్మద పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అఖిలభారత శరీర అవయవదాన సంఘ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షురాలు గూడూరు సీతామహాలక్ష్మి, నిర్మల ఫార్మసీ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ సిస్టర్ జి.నిర్మల జ్యోతి, ప్రిన్సిపల్ డాక్టర్ బి.పాముల రెడ్డి, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రేఖా నరేష్‌బాబు పాల్గొన్నారు.

ముక్కోటి సందర్భంగా ఉచిత వైద్య సేవలు

ప్రజాశక్తి-మంగళగిరి

శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళగిరి దక్షిణ గాలిగోపురం రోడ్డులోని మహేష్ క్లినిక్‌లో ఉమా యాదవ్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఈనెల 9, 10 తేదీలలో ఉచిత వైద్య సేవలు, అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్గనైజేషన్ అధ్యక్షులు డాక్టర్ తాడిబోయిన మహేష్‌యాదవ్ తెలిపారు. ఉత్తర ద్వార దర్శనం, శంఖు తీర్థానికి రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే భక్తులు, యాత్రికులకు క్లినిక్‌లో ఉచిత వైద్య సేవలు అందించి మందులు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఉత్సవాలకు హాజరైన భక్తులకు అత్యవసర పరిస్థితులలో ఉచితంగా అంబులెన్స్ సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చని సూచించారు.

కొనసాగుతున్న క్లాప్ ఆటో డ్రైవర్ల నిరవధిక సమ్మె

ప్రజాశక్తి-మంగళగిరి

క్లాప్ ఆటో డ్రైవర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేకపోతే ఆందోళనను ఉద్ధృతం చేస్తామని సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం.బాలాజీ, నాయకులు టి.శ్రీరాములు, సిపిఎం మంగళగిరి మండల కార్యదర్శి దుర్గారావు హెచ్చరించారు. క్లాప్ ఆటో డ్రైవర్ల యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె శిబిరం బుధవారానికి ఐదో రోజుకు చేరింది.. ఈ సందర్భంగా వారు శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలియజేశారు. రెండు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో క్లాప్ డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం అమలు చేయాలని, నెలకు వేతనం రూ.24,500 చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం, మంగళగిరి ఎమ్మెల్యే, మంత్రి నారా లోకేష్ స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

నినాదాలు చేస్తున్న చోదకులు

యూనియన్ అధ్యక్షులు డి.శివ, కార్యదర్శి ఎం.రవి, నాయకులు ఆర్.కృష్ణ, వై.శివ, పి.శ్రీనివాసరావు, యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల పెంపును విరమించుకోవాలి : కాంగ్రెస్

ప్రజాశక్తి-తెనాలి

ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ చందు సాంబశివుడు డిమాండ్ చేశారు. స్థానిక చెంచుపేటలోని విద్యుత్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వీవీ చిరంజీవికి బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాన్యులపై విద్యుత్ చార్జీల రూపంలో ప్రభుత్వం అధిక భారాన్ని మోపుతోందన్నారు. ఫిక్స్‌డ్ చార్జీలు, ఎలక్ట్రిసిటీ డ్యూటీ, సర్ చార్జీ, ట్రూ అప్ పేరిట భారాన్ని మోపడం సరికాదన్నారు. కార్యక్రమంలో కర్లపూడి బుల్లియ్య, గుర్రపు ద్వారకా శ్రీనివాస్, పెనుగొండ శివకుమార్, భీమా రమేష్, టి.శివనారాయణ, రాయప్ప, శంకర్‌రావు, కె.వీరాస్వామి, బి.శ్రీను,



అధికారులకు వినతిపత్రం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నామన మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

స్త్రీ, పురుష సమానత్వంపై ఇంటింటా అవగాహన

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

నేటి సమాజంలో ఇంకా కొన్ని ప్రాంతాల్లో స్త్రీ, పురుషుల మధ్య అసమానతలు ఉన్నాయని.. అటువంటివి సమాజ హితానికి మంచిదికాదని కెఎల్ యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ సైన్సెస్ డాక్టర్ కె.సుబ్రహ్మణ్యం అన్నారు. బుధవారం మంగళగిరి మండలంలోని ఆత్మకూరు గ్రామంలో కెఎల్ యూనివర్శిటీ బీసీఏ, ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో వాలంటీర్లు స్త్రీ, పురుష సమానత్వంపై ఇంటింటికీ వెళ్లి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీ, పురుషులిద్దరూ సమానమేనని చెప్పారు. విద్య, ఉద్యోగం, వివాహం తదితర విషయాలలో లింగభేదం చూపించడం సమంజసం కాదని బీసీఏ

అవగాహన కల్పిస్తున్న వాలంటీర్లు

విభాగాధిపతి డాక్టర్ కె.భగవాన్ అవగాహన కల్పించారు. ఆచార్యులు డాక్టర్ బి.కృష్ణప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ డి.ఉషారాణి, కోఆర్డినేటర్ పి.సురేష్ మాట్లాడారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆధార్ నమోదు

ప్రజాశక్తి - తెనాలి రూరల్

ఐసీడీఎస్ తెనాలి ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో చిన్నారుల కోసం బాల ఆధార్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ నెల 6 నుంచి ప్రారంభమైన ఆధార్ నమోదు ప్రక్రియ ప్రారంభమైంది. స్థానిక 13, 22 వార్డుల్లోని మఠం బజారు, 38వ వార్డు రజకపేట సెక్టార్-1 తెనాలి ప్రాజెక్టు అంగన్వాడీ కేంద్రాల్లో చేపట్టిన నమోదు ప్రక్రియను ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సౌజన్యశ్రీ బుధవారం పరిశీలించారు. ఐదేళ్లలోపు చిన్నారులు బాల ఆధార్ నమోదు ప్రక్రియ ద్వారా తమ పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు.

జనవాణిలో అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన జనవాణిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి నుంచి పార్టీ నాయకులు అర్జీలను స్వీకరించారు. ఏపీ మెడికల్ సర్వీసెస్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు , జనసేన రాష్ట్ర కార్యదర్శి బేతపూడి విజయ్ శేఖర్, గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, ఎంటిఎంసి అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు, కార్యదర్శి బళ్ల ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

13 నుంచి సంక్రాంతి సాంస్కృతిక సంబరాలు

ప్రజాశక్తి - కొల్లిపర

కళా నిలయం ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కొల్లిపరలోని అవుతు రామిరెడ్డి జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకు సంక్రాంతి సాంస్కృతిక సంబరాలు నిర్వహిస్తున్నట్లు కళానిలయం అధ్యక్షులు జొన్నల అమ్మిరెడ్డి, కార్యదర్శి బొమ్మరెడ్డి ప్రభాకరరెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. కూచిపూడి నృత్యం, నాటికలు, ముగ్గుల పోటీలు, కోలాట, జానపదనృత్య ప్రదర్శనలు ఉంటాయని చెప్పారు. 2023-2024 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు స్మారక ప్రతిభా పురస్కారాలు, ఉపకార వేతనాలు ఇవ్వనున్నట్లు చెప్పారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-చేబ్రోలు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని ఎంఈవో ఆర్.సుబ్బారావు తెలిపారు. వేజెండ్ల ఎంపీపీ ప్రాథమిక పాఠశాలలో వివిధ రకాల మొక్కలను ఉపాధ్యాయులు శ్రీనివాసమూర్తి, టి.విజయశ్రీలతో కలసి బుధవారం నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థులు మొక్కలను దత్తత తీసుకుని, వాటిని సంరక్షించాలని సూచించారు. ప్రేరణ సేవా సంస్థ 60 పూలు, క్రోటాన్, పండ్ల మొక్కలను ఉచితంగా అందజేసిందని ఉపాధ్యాయులు చెప్పారు.

ప్లాస్టిక్ సంచుల విక్రయాలపై కొరడా

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో ప్లాస్టిక్ సంచుల వినియోగం, విక్రయంపై కఠిన చర్యలకు అధికారులు ఉపక్రమించారు. నగర పాలక సంస్థ పరిధిలోని మంగళగిరి, తాడేపల్లి ప్రాంతాల్లో బుధవారం సచివాలయ సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి, దుకాణాలపై దాడులు చేశారు. పలు దుకాణాల్లో విక్రయానికి సిద్ధంగా ఉన్న 25 కిలోల ప్లాస్టిక్ సంచులను సీజ్ చేశామని కమిషనర్ అలీం బాషా తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన వారికి ఇకపై భారీ మొత్తంలో జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.

వర్సిటీ జువాలజీ విభాగంలో యుజిసి జాతీయ సదస్సు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని జువాలజీ అండ్ ఆక్వాకల్చర్ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల యుజిసి జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు సదస్సు డైరెక్టర్, విభాగాధిపతి ఆచార్య వి. వెంకటరత్నమ్మ తెలిపారు. లిరీసెంట్ అడ్వాన్ సెస్ ఇన్ టాక్సికాలజీ, ఇమ్యూనాలజీ అండ్ బయోడైవర్సిటీలి అనే అంశంపై ఈనెల 29, 30 తేదీలలో సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు సదస్సు బ్రోచర్‌ను బుధవారం వైస్ ఛాన్సలర్ ఆచార్య కే .గంగాధర రావు, రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విసి ఆచార్య గంగాధరరావు మాట్లాడుతూ సదస్సు జయప్రదంగా జరగాలని ఆకాంక్షించారు. రిజిస్ట్రార్ సింహాచలం మాట్లాడుతూ జాతీయ సదస్సు నిర్వహణకు తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. వెంకటరత్నమ్మ మాట్లాడుతూ జాతీయ సదస్సుకు పరిశోధన పత్రాలను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 25వ తేదీలోగా ఆసక్తి ఉన్న పరిశోధకులు, అధ్యాపకులు, పారిశ్రామికవేత్తలు, విద్యార్థులు తమ పరిశోధన పత్రాలను సమర్పించి రిజిస్ట్రేషన్ చేయించు కోవాలని కోరారు. సందర్భంలో విభాగం అధ్యాపకులు , సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కే. వీరయ్య, ఆచార్య సునీత, ఆచార్య పీవీ కృష్ణ, ఆచార్య జగదీష్ నాయక్, ఆచార్య పద్మావతి పరిశోధకులు పాల్గొన్నారు.

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న పెద్దబ్బయ్య, తదితరులు

రేపటి నుండి గుంటూరు కళాపరిషత్ నాటకోత్సవాలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు కళా పరిషత్ 27వ వార్షిక నాటకోత్సవాలు జనవరి 10, 11, 12 తేదీల్లో స్థానకి వెంక టేశ్వరా విజ్ఞాన మంది రంలో నిర్వహిస్తున్నట్లు కళాపరిషత్ గౌరవ సలహాదారు ఆలోకం పెద్దబ్బయ్య తెలిపారు. బుధవారం వెంకటేశ్వరా విజ్ఞాన మందిరంలో విలేకరుల సమావేశంలో నాటకోత్సవాల బ్రోచర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా పెద్దబ్బయ్య మాట్లాడుతూ ప్రతిరోజూ సాయంత్రం 6 గంటలకు ప్రారంభం అవుతాయని, సమయపాలన ఖచ్చితంగా పాటిస్తామన్నారు. మొదటి రోజు స్వేచ్ఛ, జనరల్ భోగీలు, బుతువులు లేని కాలం నాటికలు ప్రదర్శిస్తామన్నారు. రెండోరోజు అష్టమ వసువు సాంఘిక పద్యనాటకం ఉంటుందన్నారు. మూడో రోజు 12వ తేదీన ఉదయం 10 గంటలకు సి.నాగభూషణం నటప్రస్థానం అనే అంశంపై సదస్సు జరుగుతుందన్నారు. బ్రోచర్ ఆవిష్కరణలో అధ్యక్షులు పి.వి.మల్లిఖార్జునరావు, ఉపాధ్యక్షులు నాయుడు గోపి పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గద్దె తిరుపతిరావు

రేపటి నుండి నరెడ్కో ప్రాపర్టీషో

హాజరు కానున్న సిఎం చంద్రబాబునాయుడు

ప్రజాశక్తి-గుంటూరు

నరెడ్కో కాపిటల్ జోన్, గుంటూరు 12వ ప్రాపర్టీ షో ఈనెల 10, 11, 12వ తేదీల్లో గుంటూరులోని చేబ్రోలు హనుమయ్య కంపెనీ ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు కమిటీ ఛైర్మన్ గద్దె తిరుపతిరావు తెలిపారు. ఈ ప్రాపర్టీ షో ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలియజేశారు. బుధ.వారం ప్రాపర్టీషో నిర్వహించే ప్రాంగణంలో విలేకరుల సమావేశంలో తిరుపతిరావు మాట్లాడుతూ సిఎంతో పాటు, మంత్రి నారాయణ స్థానిక ప్రజాప్రతినిధులు హాజరు అవుతారని తెలిపారు. నారెడ్కో ఛైర్మన్ హీరా నందని, నేషనల్ ప్రెసిడెంట్ గడ్డిపాటి హరిబాబు, స్టేట్ ప్రెసిడెంట్ చక్రధర్, మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు వంటి ప్రముఖులు హాజరయ్యే అవకాశం ఉందన్నారు. ప్రాపర్టీషో నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 150 స్టాల్స్‌తో ఏర్పాటు చేస్తున్న ఈ షోలో బిల్డర్స్, రియల్టర్లు, జాతీయ బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు, బిల్డింగ్ మెటీరియల్ సప్లయర్లు పాల్గొంటా యన్నారు. ఈ మెగా ప్రాపర్టీషో గుంటూరు ప్రాంతంలో రియల్ ఎస్టేట్ పరిశ్రమకు మరింత ప్రోత్సాహం అందించే అవకాశాలను కల్పిస్తుందని చెప్పారు.కావున గుంటూరు నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలిన కోరారు. సమావేశంలో నరెడ్కో స్టేట్ సెక్రెటరీ మామిడి సీతారామయ్య, కాపిటల్‌జోన్ ప్రెసిడెంట్, సెక్రెటరీలు పెరవలి నాగవంశీ, వి.శ్రీనాథ్, మధుసూదనరెడ్డి, శ్రీనివాస్ కుమార్, హరిబాబు పాల్గొన్నారు.

1వ తేదీన హిందూ ఇంజినీరింగ్ కాలేజీలో క్రాఫ్టర్స్ బాలోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఇంజినీరింగ్ కాలేజిలో ఫిబ్రవరి 1వ తేదీన ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న క్రాఫ్టర్స్ బాలోత్సవ మేళాను విద్యార్థులు వినియోగించుకోవాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు కోరారు. బుధవారం బాలోత్సవం ఆహ్వానత్రాలను ఎమ్మెల్సీ లక్ష్మణరావు, కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ చెరువు రామకృష్ణమూర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో సజనాత్మకత పెంచేందుకు "క్రాఫ్టర్స్" దోహదం చేస్తుందన్నారు. కళాశాల సెక్రెటరీ రామకష్ణమూర్తి మాట్లాడుతూ కళాశాల అభివద్ధిలో భాగంగా గత నెల నిర్వహించిన ఆదర్శ క్రీడోత్సవాలు విజయవంతమైన స్ఫూర్తితో క్రాఫ్టర్స్ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇందులతో భాగంగా విద్యార్థులకు క్విజ్, సింగింగ్, డాన్సింగ్, చేతివ్రాత, అనుకరణ, క్రాఫ్ట్, క్రియేటివ్, ఇమేజిన్, నేచురల్, కన్వ తదితర అంశాలలో పెద్ద ఎత్తున పోటీలు నిర్వహించి బహుమతులు అందచేస్తామన్నారు. పాల్గొన్న ప్రనతి ఒక్కరికీ ప్రశంసా పత్రం ఇస్తామన్నారు. ఆహ్వాన పత్రికల ఆవిష్కరణలో ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ వి.నర్సిరెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.ఎం.ప్రసాద్, వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ కెవిఎస్ దుర్గాప్రసాద్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఆహ్వానపత్రికలను ఆవిష్కరిస్తున్న కెఎస్ లక్ష్మణరావు, తదితరులు

రాష్ట్ర సైన్స్ ఫెయిర్‌లో సత్తాచాటిన జిల్లా విద్యార్థులు

ప్రజాశక్తి-గుంటూరు

విజయవాడ, మురళి రిసార్ట్‌లో జనవరి 7, 8 తేదీల్లో నిర్వహి ంచిన రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో గుంటూరు జిల్లా విద్యా ర్థులు విజయ దుందుభి మోగించారు. ఇటీవల జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ చూపిన ఆరు ప్రాజెక్టులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయగా, వాటిలో నాలుగు ప్రాజెక్ట్‌లు సదరన్ ఇండియా స్థాయికి ఎంపికైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి.రేణుక తెలిపారు. పుదుచ్చేరిలో జనవరి 21 నుంచి 25వ తేదీ వరకూ సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్ జరుగుతుం దన్నారు. ఎపి నుండి ఎంపికైన 35 ప్రాజెక్టులలో అందులో నాలుగు ప్రాజెక్టులు గుంటూరు జిల్లా నుండి ఉన్నాయన్నారు. వారిలో విద్యార్థి వ్యక్తిగత విభాగంలో నారాకోడూరు జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని షేక్.నజ్మా రూపొందించిన సర్వింగ్ రోబోట్, ముట్లూరు జెడ్పీ హైస్కూల్ విద్యార్థి పవన్ దుర్గ తయారు చేసిన సోలార్ హెల్మెట్, విద్యార్థి గ్రూపు విభాగంలో గుంటూరు ఎస్.ఎస్.ఎన్.ఓ. హైస్కూల్ విద్యార్థులు అనీసా బేగం, ఎర్చిత రూపొందించిన గగన్‌యాన్ మిషన్, టీచర్ విభాగంలో జి.జి.పాలెం హైస్కూల్ భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు గవిని శ్రీనివాసరావు తయారు చేసిన ఎలక్ట్రో మాగ్నటిజం ప్రాజెక్టులు ఎంపికయ్యాయి. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను డిఇఒతోపాటు, జిల్లా సైన్స్ అధికారి షేక్ గౌసుల్ మీరా, గైడ్ టీచర్లు అరుణకుమారి, రామాంజనేయులు, ఆరిఫ్ బేగ్, శివారెడ్డి భాస్కరరావు అభినందించారు.



బహుమతులు అందుకుంటున్న జిల్లా విద్యార్థులు, ఉపాధ్యాయుడు

గుంటూరుకు మరో ఆర్‌వోబీ మంజూరు

రెడ్డిపాలెం-గడ్డిపాడు మధ్య రైల్వే ట్రాక్‌పై బ్రిడ్జికి అనుమతి

ఫలించిన కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కృషి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డు మీదుగా విజయవాడ వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందిగా ఉన్న రెడ్డిపాలెం రైల్వే గేటు వద్ద బ్రిడ్జి నిర్మాణానికి రైల్వేశాఖ ఆమోదం తెలిపింది. ఈమేరకు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కృషితో రైల్వే వోవర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.107.79 కోట్లు మంజూరు చేసింది. ఈమేరకు రైల్వే శాఖ ఉన్నతాధికారులు రాసిన లేఖ బుధవారం కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు అందింది. రెడ్డిపాలెం-గడ్డిపాడు మధ్య గుంటూరు- విజయవాడ రైల్వే ట్రాక్‌పై ఆర్‌వోబి నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంతంలో రాకపోకలు మరింత పెరుగుతాయి. నాలుగు లైన్ల ఆర్‌వోబికి పెమ్మసాని చంద్రశేఖర్ ఎంపిగా గెలిచిన వెంటనే కేంద్రానికి ప్రతిపాదనలు పంపగా వెంటనే ఆమోదం లభించింది. ఇప్పటికే గుంటూరులో శంకర్‌విలాస్ వద్ద ఆర్‌వోబి నిర్మా ణం కోసం ప్రతిపాదనలు ఆమోదం తెలుపుతూ రూ.98 కోట్ల నిధులను విడుదల చేశారు. తాజాగా మరో బ్రిడ్జినిర్మాణానికి కూడా అనుమతి రావడంతో గుంటూరులో కీలకమైన రెండు ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ప్రస్తుతం గుజ్జనగుండ్ల-పలకలూరు-పేరేచర్ల రహదారి నిర్మాణం కూడా జరుగుతున్న నేపథ్యంలో గుంటూరు నగరంలో ప్రవేశించకుండానే పేరేచర్ల మీదుగా ఇన్నర్ రింగ్ రోడ్డు మీదుగా రెడ్డి పాలెం ఆర్‌వోబీ మీదుగా విజయవాడ మార్గంలో జాతీయ రహదారిపైకి భారీ వాహనాలు ప్రవేశించే అవకాశం ఉంటుంది. అలాగే తెనాలి, పొన్నూరు, రేపల్లే మార్గంలోకి వెళ్లాలన్నా ఈ మార్గం ద్వారా వెళ్లడం సులువు అవుతుంది.

విద్యార్థినిని అభినందిస్తున్న కాలేజి సెక్రెటరీ, ప్రిన్సిపాల్ తదితరులు

నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్‌నకు టిజెపిఎస్ విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి-గుంటూరు

కర్నాటకలోని గుల్బర్గా యూనివర్సిటీలో ఈనెల 14 నుండి 21వ తేదీ వరకూ జరిగే నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్‌నకు స్థానిక టిజెపిఎస్ కాలేజి ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ షేక్.జాస్మిన్ ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.అనితాదేవి తెలిపారు. బుధవారం కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ కె.వి.బ్రహ్మం జాస్మిన్‌ను అభినందించారు. ఇటువంటి ప్రత్యేక శిబిరాలను వాలంటీర్లు వినియోగించుకోవాలని, అక్కడ ఇచ్చే శిక్షణలో లలిత కళలు, సంస్కృతి, ప్రేరణాత్మకమైన తరగతులలో శిక్షణ, సామాజిక పరమైన అంశాలు, వ్యక్తిత్వ వికాసంలో తదితర అంశాలు ఉంటాయన్నారు. జాస్మిన్‌కు కళాశాల అధ్యక్షులు పోలిశెట్టి శ్యాంసుందర్, నాగ సుందరం, జిల్లా ఎన్‌ఎస్‌ఎస్ అధికారి డాక్టర్ జె.వి.సుధీర్ కుమార్, ఆర్ జయ శైలజ అభినందనలు తెలిపారు.

చలపతి ఫార్మసీలో కమ్యూనికేషన్ మోటివేషన్ క్లాస్

ప్రజాశక్తి-గుంటూరు

లాంలోని చలపతి ఫార్మసీ కళాశాలలో బుధవారం ఐక్యూఎసి సహకారంతో 'రోల్ అఫ్ హుమన్స్ ఇన్ కమ్యూనికేషన్' అనే అంశంపై మోటివేషనల్ క్లాస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మలినేని ఇంజినీరింగ్ కళాశాల ప్రొఫెసర్, డీన్ డాక్టర్ జె.కిషోర్‌బాబు హజరై ప్రసంగించారు.డాక్టర్ కిషోర్‌బాబు మాట్లాడుతూ మానవులు ఇతర జీవులకంటే ఎక్కువ మెరుగైన కమ్యూనికేషన్ సామర్థ్యాలు కలిగి ఉన్నారన్నారు. మానవుల్లో భాషాశక్తి, భావ ప్రకటన నైపుణ్యం, సృజనాత్మకత కారణంగా కమ్యూనికేషన్ మరింత సమర్థవంతంగా జరుగుతుందన్నారు. కమ్యూనికేషన్ అనేది మానవ జీవితంలో ముఖ్యమైన భాగమని, ఇది మన భావోద్వేగాలు, అభిప్రాయాలు, ఆలోచనలు, సమాచారం ఇతరులకి వ్యక్తపరచడానికి ఉపయోగించే సాధనమని చెప్పుకోవచ్చన్నారు. కమ్యూనికేషన్ లేకుండా మానవ సంబంధాలు అసాధ్యంగా మారుతాయని, మానవ కమ్యూనికేషన్ వ్యక్తిగత, సామాజిక, వృత్తిపరమైన సంబంధాలను బలోపేతం చేస్తుంది. మానవ జీవనంలో కమ్యూనికేషన్ ప్రాథమిక అవసరమని చెప్పారు. వర్చువల్, నాన్ వర్చువల్, డిజిటల్ కమ్యూనికేషన్ గురించి వివరించారు. మొబైల్‌ఫోన్లు, ఇంటర్నెట్, సామాజిక మాధ్యమాలు మానవ కమ్యూనికేషన్‌ను మరింత వేగవంతం, సమర్థవంతం చేశాయని, టెక్నాలజీ ద్వారా ప్రపంచం అంతా ఒక చిన్నగ్రామంలా మారిందన్నారు. మానవుల కమ్యూనికేషన్ సామాజిక, ఆర్థిక, మరియు సాంస్కృతికఅభివద్ధికి దోహదపడుతుంది.కమ్యూనికేషన్ సామర్థ్యాలు మెరుగుపరుచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ కిషోర్‌బాబుకు జ్ఞాపిక అందచేస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు